Published from
Telangana and Andhra Pradesh

PRGI NO.TELTEL/2010/33275

ఎడిటర్- కలకొండ రామకృష్ణ

ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily జాతీయ దినపత్రిక

Digital Editions : www.prajakalam.in., epaper.prajakalam.in , www.magzter.com, www.paperboy.com

సోమవారం | 02-11- 2026 | సంపుటి: 17, సంచిక: 212, | పేజీలు: 12, | వెల: 3/-

సముద్ర గర్భంలో వింత జీవి



- 9 ఏళ్ల తర్వాత.. కెమెరాకు చిక్కిన అరుదైన చేప!
- పారదర్శకమైన తల.. ఆకుపచ్చ కళ్లు
- ఆరు అంగుళాల పొడవున్న బారెల్‌ఐ చేప
- సముద్ర గర్భంలో 1,970 అడుగుల లోతులో గుర్తింపు
- 20 నిమిషాల పాటు పరిశీలించిన శాస్త్రవేత్తలు

2లో



మోదీని గద్దె దించేసి గుజరాత్‌కు పంపేస్తాం

- పేదలను లక్ష్యంగా చేసుకొనే ఓట్ చోరీ - ఇప్పటికే 13.5 కోట్ల ఓట్లు తొలగించారు
- మరో 7 కోట్ల ఓట్లు తీసేసి దొడ్డిదారిన అధికారంలోకి రావాలని కుట్ర: రేవంత్
- జ్ఞానేశ్‌ను ఇంటికి పంపేసి ప్రజలకు మోదీ క్షమాపణ చెప్పాలి: మహేశ్ గౌడ్
- ఓటర్ల జాబితాలో అక్రమాలపై ఐదారేళ్లుగా రాహుల్ హెచ్చరిస్తున్నారు: భట్టి

న్యూఢిల్లీ, నవంబరు 1 : మోదీ రావణుడు అని, ఆయన్ను గద్దె దించి.. గుజరాత్‌కు పంపేదాకా విశ్రమించేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మోదీని ఓడించేందుకు తెలంగాణ నుంచి కాంగ్రెస్ కార్యకర్తల రూపంలో వానరసైన్యం ఢిల్లీకి వచ్చిందన్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలోని ఇండీ కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు ముందు తెలంగాణ భవన్‌లో పార్టీ శ్రేణులను ఉద్దేశించి రేవంత్ మాట్లాడారు. మోదీ మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు పేద ప్రజలను లక్ష్యంగా చేసుకొని వారి ఓట్లను తొలగిస్తున్నారని రేవంత్ ఆరోపించారు.

తరువాయి 2వ పేజీలో...

నేడు తెలంగాణకు అమిత్ షా

హైదరాబాద్‌లో మహా పాదయాత్ర.. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

- చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి దర్శనం
- నిజాం కాలేజీ నుంచి మొజంజాహీ మార్కెట్ వరకు పాదయాత్ర
- ఏఎస్ఎల్ బృందం పర్యటన ఏర్పాట్లపై ప్రత్యేక పరిశీలన
- షా షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు
- పార్టీ నాయకత్వంపై రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు
- పార్టీని బలహీనపరుస్తున్న వారిని గుర్తించాలని విజ్ఞప్తి





హైదరాబాద్, నవంబర్ 1 (ప్రజా కలం ప్రతినిధి)

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సోమవారం తెలంగాణ పర్యటనకు రానున్నారు. బీజేపీ చేపట్టిన 'లోక్‌తంత్ర బచావో--అరాచకత హటావో' కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహిం చనున్న మహా పాదయాత్రలో ఆయన పాల్గొననున్నారు. నిజాం కాలేజీ సమీపంలోని బాబూ జగ్జీవన్‌రాం విగ్రహం నుంచి మొజంజాహీ మార్కెట్ వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర సాగే ఈ యాత్రలో అమిత్ షా స్వయంగా నడవనున్నారు. కేంద్ర హోంమంత్రి పర్యటన నేపథ్యంలో నగరంలో రాజకీయ సందడి నెలకొనగా, పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

తరువాయి 2వ పేజీలో...

భగవంతుడు సర్వాంతర్యామి..

నిస్వార్థంగా కోరుకుంటే కోరికలు తీరుస్తాడు!
ధర్మమార్గంలో నడిస్తే భగవంతుడే మనల్ని రక్షిస్తాడు
ధన్వాడ, మంథనిలో గణపతి సచ్చిదానంద స్వామీజీ దివ్య ప్రవచనం
స్వామివారి రాకతో పులకించిన మంథని గడ్డ
రెండుమూడేళ్ల నిరీక్షణకు నేడు ఫలితం దక్కింది
ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు





మంథని/ధన్వాడ (ప్రజా కలం ప్రతినిధి) : భగవంతుడు సర్వాంతర్యామి అని, భక్తులు ఏ రూపంలో, ఏ పేరుతో స్మరించినా వారి హృదయాల్లో కొలువై ఉంటాడని అవధూత దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. భగవంతుడిని నిస్వార్థంగా, సహేతుకమైన కోరికలతో ఆరాధిస్తే తప్పక అనుగ్రహిస్తారని పేర్కొన్నారు. ధర్మాన్ని ఆచరిస్తూ, అహింసా మార్గంలో పయనిస్తే జీవితంలో విజయాలు సాధించవచ్చని, మానవ సేవే మాధవసేవగా భావించి జీవించాలని పిలుపునిచ్చారు.

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆహ్వానం మేరకు ఆదివారం భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడతో పాటు మంథనిలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో స్వామీజీ పాల్గొని భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. స్వామివారి రాకతో ధన్వాడ, మంథని ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు.

భగవంతుడు మన హృదయాల్లోనే కొలువై ఉంటాడు..

భగవంతుడు ఎక్కడో లేడని, ప్రతి ఒక్కరి హృదయంలోనే కొలువై ఉంటాడని స్వామీజీ వివరించారు. భక్తులు పూలతో పూజించి, నైవేద్యం సమర్పిస్తారని, భక్తిశ్రద్ధలతో సమర్పించిన నైవేద్యాన్ని భగవంతుడు సూక్ష్మరూపంలో స్వీకరిస్తారని తెలిపారు. భగవంతుడికి జయం అవసరం లేదని, ఆయనను విశ్వసించే భక్తులకు విజయాన్ని ప్రసాదిస్తారని చెప్పారు. దేవుడిని కుటుంబ సభ్యుడిగా భావించి మనస్ఫూర్తిగా ఆరాధించాలని సూచించారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా భగవంతుడిపై నమ్మకం కోల్పోకుండా ధర్మబద్ధంగా ముందుకు సాగాలని హితవు పలికారు.

తిరుమల శ్రీవారి మహిమను వివరించిన స్వామీజీ

భగవంతుడి మహిమను వివరిస్తూ బ్రిటిష్ పాలన కాలంలో తిరుమలలో జరిగిన ఓ సంఘటనను స్వామీజీ ప్రస్తావించారు. శ్రీవారికి సమర్పించే నైవేద్యాన్ని అర్చకులే తింటున్నారనే అనుమానం అప్పటి కలెక్టర్‌కు కలిగిందని తెలిపారు. ఈ అనుమానాన్ని నివృత్తి చేసేందుకు ప్రధాన అర్చకులు, ఇతర అర్చకులు కలెక్టర్ సమక్షంలోనే తెరలేకుండా పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారని చెప్పారు. అనంతరం నైవేద్యంలో కనిపించిన మార్పును గమనించిన కలెక్టర్ భగవంతుడి మహిమను గుర్తించి అర్చకులను అభినందించినట్లు వివరించారు. భగవంతుడి లీలలు అనంతమని, ఆయన సర్వాంతర్యామి అని ఈ ఘటన తెలియజేస్తోందన్నారు.

ధన్వాడలో మహాపూర్ణాహుతి యజ్ఞంలో పాల్గొన్న స్వామీజీ

మంత్రి శ్రీధర్‌బాబు ఆహ్వానం మేరకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో ధన్వాడకు చేరుకున్న గణపతి సచ్చిదానంద స్వామీజీకి మంత్రి హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామీజీని తన నివాసానికి తీసుకెళ్లారు. ధన్వాడలోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో లోకకల్యాణార్థం నిర్వహించిన మహాపూర్ణాహుతి యజ్ఞంలో స్వామీజీ పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు.

స్వామివారి రాకతో పులకించిన మంథని గడ్డ..

ధన్వాడలో కార్యక్రమాలు ముగిసిన అనంతరం స్వామీజీ రోడ్డు మార్గంలో మంథనికి చేరుకున్నారు. పట్టణంలోని శివకిరణ్ గార్డెన్స్‌లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వచనాలు అందించారు. స్వామివారి రాకతో మంథని ప్రాంతమంతా భక్తిపారవశ్యంలో మునిగిపోయింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దివ్య ఆశీస్సులు పొందారు.

ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలి..

స్వామివారి దివ్య ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ప్రజలు ముఖ్యంగా మంథని, ధన్వాడ ప్రాంతవాసులు అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రజల కష్టాలు తొలగి అందరూ ప్రశాంతంగా జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఎన్ని కష్టాలు ఎదురైనా దత్తాత్రేయ స్వామివారి ఆశీస్సులతో వాటిని అధిగమించగలమనే విశ్వాసం ఉందన్నారు. మంథని ప్రాంతంపై స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్ మక్కాన్‌సింగ్ దంపతులు, మంత్రి లక్ష్మణ్‌కుమార్ సతీమణి, జిల్లా కలెక్టర్, రామగుండం పోలీస్ కమిషనర్, జిల్లా అధికారులు, ఆధ్యాత్మికవేత్తలు, రాజకీయ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

రెండుమూడేళ్ల నిరీక్షణకు నేడు ఫలితం: మంత్రి శ్రీధర్‌బాబు

స్వామీజీ మంథని, ధన్వాడ ప్రాంతాలకు విచ్చేయడం తమ కుటుంబంతో పాటు ప్రాంత ప్రజల అదృష్టమని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భావోద్వేగంగా పేర్కొన్నారు. స్వామివారి దర్శన భాగ్యం కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నామని తెలిపారు. గత రెండుమూడేళ్లుగా తన తల్లి జయశ్రీ, సతీమణి, కుటుంబ సభ్యులు స్వామీజీ ఈ ప్రాంతానికి వచ్చి ప్రజలకు ఆశీర్వచనాలు అందించాలని కోరుకుంటున్నారని చెప్పారు. తమ నిరీక్షణకు నేడు ఫలితం దక్కిందన్నారు. ధన్వాడలో దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని ఏర్పాటు చేసిన తర్వాత స్వామీజీ స్వయంగా విచ్చేసి మహాపూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొనడం విశేషమని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలకు స్వామివారి ఆశీస్సులు లభించడం గొప్ప అదృష్టమన్నారు. స్వామివారి పాదాలకు నమస్కరించి మంథని ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



కులగణనపై అసెంబ్లీ సమావేశం నిర్వహించండి

సీఎం రేవంత్‌రెడ్డికి కల్వకుంట్ల కవిత లేఖ

హైదరాబాద్, నవంబర్ 1 (ప్రజా కలం ప్రతినిధి)

జనగణనలో ఓబీసీ కులగణన కాలమ్ చేర్చాలని కోరుతూ ప్రత్యేకంగా శాసన సభ, శాసన మండలి సమావేశాలు చేపట్టి తీర్మానం చేయాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కోరారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆదివారం ఆమె బహిరంగ లేఖ రాశారు. జన గణనలో ఆదివాసీల మతాన్ని నమోదు చేసేందుకు కూడా ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలంటూ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ నుంచి ఇంటింటి జనగణన ప్రారంభమవుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం స్పందించాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా బీసీలకు జనాభా దామాషా మేరకు ఫలాలు అందడం లేదని కవిత పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఓబీసీలు ఎంతమంది ఉన్నారనే దానిపై చట్టబద్ధమైన లెక్కలు లేకపోవడంతోనే.. ఇలాంటి పరిస్థితి వచ్చిందని తెలిపారు.



ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు కేటీఆర్ పరామర్శ

తలమడుగులో బాధిత కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున సాయం
రైతుగర్జన సభలో కాంగ్రెస్, బీజేపీలపై కేటీఆర్ విమర్శలు

ఆదిలాబాద్, నవంబర్ 1 (ప్రజా కలం ప్రతినిధి)

"ఏడాదిపాటు ధైర్యంగా ఓపిక పట్టండి.. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే. రైతు కుటుంబాలకు భరోసా కల్పించి అన్ని విధాలా ఆదుకుంటాం" అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు అన్నారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో రైతులు, వారి కుటుంబాలు మనోధైర్యం కోల్పోవద్దని, పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని తలమడుగు మండలంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న నలుగురు రైతుల కుటుంబాలను ఆదివారం సాయంత్రం కేటీఆర్ పరామర్శించారు. బాధిత కుటుంబాలను ఓదార్చి, ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో కలిసి పార్టీ తరఫున రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం చెక్కులను అందజేశారు.

తరువాయి 2వ పేజీలో...

కలం కౌంటర్



మేడిగడ్డను సందర్శించిన మహారాష్ట్ర సీఎస్

మహదేవపూర్ రూరల్, నవంబరు 1 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీని మహారాష్ట్ర చీఫ్ సెక్రటరీ రాజేష్ అగర్వాల్ సందర్శించారు. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా సిరొంచా మండలంలోని పలు ప్రభుత్వ కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. పల్లె నిద్ర అనంతరం ఆయన ఆదివారం మేడిగడ్డ బ్యారేజీని సందర్శించినట్లు అధికారులు తెలిపారు. బ్యారేజీతో పాటు మహారాష్ట్ర వైపు ఉన్న వడిదం పార్క్, తదితర సందర్శనీయ ప్రదేశాలను పరిశీలించినట్లు పేర్కొన్నారు. బ్యారేజీకి వచ్చిన మహారాష్ట్ర చీఫ్ సెక్రటరీ రాజేష్ అగర్వాల్ మేడిగడ్డ ఈఈ సురేష్ ప్రాజెక్టు గురించి వివరించారు.



నేడు తెలంగాణకు అమిత్ షా

మొదటి పేజీ తరువాయి...

భద్రతా ఏర్పాట్లపై ఏఎస్ఎల్ బృందం ఆరా

అమిత్ షా పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు వచ్చిన అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) బృందం బీజేపీ నాయకులు, పోలీసు అధికారులతో సమావేశమైంది. పర్యటనకు సంబంధించిన రూట్‌మ్యాప్‌ను క్షుణ్ణంగా పరిశీలించింది. మార్గమధ్యంలో చేపట్టాల్సిన భద్రతా చర్యలు, సభా ప్రాంగణంలో ఏర్పాట్లు, జనసమీకరణ, వాహనాల రాకపోకలు, భద్రతా నియంత్రణ తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేసింది. ముఖ్యంగా చార్మినార్‌లోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయ దర్శనం, గోషామహల్ నియోజకవర్గ పరిధిలో జరిగే పాదయాత్ర నేపథ్యంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. షా పర్యటన షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చోటుచేసుకోవడంతో భద్రతా ఏర్పాట్లను కూడా అందుకు అనుగుణంగా సర్దుబాటు చేస్తున్నారు.

రెండు కిలోమీటర్ల మేర పాదయాత్ర

తాజా షెడ్యూల్ ప్రకారం సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు అమిత్ షా బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి 1.25 గంటలకు చార్మినార్‌లోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ఐటీసీ కాకతీయ హోటల్‌కు చేరుకుంటారు.

సాయంత్రం 4 గంటలకు హోటల్ నుంచి బయలుదేరి నిజాం కాలేజీ సమీపంలోని బాబూ జగ్జీవన్‌రాం విగ్రహం వద్దకు చేరుకుంటారు. అక్కడ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం పాదయాత్ర ప్రారంభిస్తారు. సాయంత్రం 4.15 నుంచి 5.15 గంటల వరకు యాత్ర కొనసాగనుంది. మొజంజాహీ మార్కెట్ వద్ద పాదయాత్ర ముగిసిన అనంతరం 5.15 నుంచి 5.45 గంటల వరకు నిర్వహించే బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగిస్తారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ఢిల్లీకి తిరుగు ప్రయాణమవుతారు. మధ్యలో కేటాయించిన రిజర్వ్ సమయంలో రాష్ట్రానికి చెందిన ప్రముఖులు, పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యే అవకాశముున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

లక్ష మందితో జనసమీకరణకు సన్నాహాలు

మహా పాదయాత్రను విజయవంతం చేసేందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసింది. ఈ కార్యక్రమానికి సుమారు లక్ష మందిని సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. భారీ జనసమీకరణతో పార్టీ బలాన్ని చాటేందుకు నియోజకవర్గాల వారీగా నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్‌తో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలను తిప్పికొట్టడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని బీజేపీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ అంశంపై తమ వాదనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు హైదరాబాద్ పాదయాత్రను వేదికగా చేసుకోవాలని పార్టీ భావిస్తోంది. ఢిల్లీలో కాంగ్రెస్ చేపడుతున్న నిరసనలకు హైదరాబాద్ కేంద్రంగా రాజకీయంగా సమాధానం ఇవ్వాలన్నది కమలనాథుల వ్యూహంగా కనిపిస్తోంది.

పది ఉమ్మడి జిల్లాల్లోనూ ర్యాలీలు?


హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పది ఉమ్మడి జిల్లాల్లోనూ పాదయాత్రలు, ర్యాలీలు నిర్వహించే అంశాన్ని బీజేపీ పరిశీలిస్తున్నట్లు సమాచారం. నిర్మల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించే అవకాశాలున్నాయి. ఈ నెల 5న కరీంనగర్‌లో చేపట్టనున్న పాదయాత్రకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ హాజరుకానున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల అనంతరం అమిత్ షా తెలంగాణలో పర్యటించడం ఇదే తొలిసారి కావడంతో ఈ పర్యటనకు రాజకీయ ప్రాధాన్యం ఏర్పడింది.

షాకు స్వాగతం.. పార్టీ నేతలపై రాజాసింగ్ విమర్శలు

మరోవైపు అమిత్ షా పర్యటన వేళ బీజేపీకి రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. తన నియోజకవర్గానికి కేంద్ర హోంమంత్రి వస్తుండటంతో ఆయనకు స్వాగతం పలుకుతూనే రాష్ట్ర బీజేపీ నాయకత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నది కేంద్ర నాయకత్వంతో పాటు పార్టీ కార్యకర్తల కల అని పేర్కొన్నారు. అయితే రాష్ట్రానికి చెందిన కొందరు నాయకులు పార్టీని బలహీనపరుస్తున్నారని, పార్టీకి నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. అలాంటి నాయకులను గుర్తించి పక్కన పెట్టాలని అమిత్ షాకు విజ్ఞప్తి చేశారు. పార్టీని బలోపేతం చేయాలంటే నాయకత్వంలో మార్పులు తీసుకురావాలని, కొత్త టీమ్‌ను సిద్ధం చేయాలని కోరారు. కొత్త నాయకత్వంతో ముందుకు వెళితే తెలంగాణలో పార్టీ అధికారంలోకి రావడానికి అవసరమైన పరిస్థితులు ఏర్పడతాయని వ్యాఖ్యానించారు. అమిత్ షా పర్యటన ఒకవైపు పార్టీ శ్రేణుల్లో ఆసక్తి రేపుతుండగా, మరోవైపు రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర బీజేపీలో అంతర్గత నాయకత్వ అంశాన్ని మరోసారి తెరపైకి తెచ్చాయి. కేంద్ర హోంమంత్రి పర్యటనలో రాజకీయంగా ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయన్నది ఆసక్తికరంగా మారింది.

సముద్ర గర్భంలో వింత జీవి

- 9 ఏళ్ల తర్వాత.. కెమెరాకు చిక్కిన అరుదైన చేప!
- పారదర్శకమైన తల.. ఆకుపచ్చ కళ్లు
- ఆరు అంగుళాల పొడవున్న బారెల్‌ఐ చేప
- సముద్ర గర్భంలో 1,970 అడుగుల లోతులో గుర్తింపు
- 20 నిమిషాల పాటు పరిశీలించిన శాస్త్రవేత్తలు



హైదరాబాద్, నవంబర్ 1 (ప్రజా కలం ప్రతినిధి)

సముద్ర గర్భంలో ఎన్నో వింత జీవులు నివసిస్తున్నాయి. వాటిలో కొన్ని అత్యంత అరుదుగా మాత్రమే మనుషుల కంటికి కనిపిస్తాయి. అలాంటి ఓ అద్భుతమైన సముద్ర జీవికి సంబంధించిన అరుదైన దృశ్యాలను శాస్త్రవేత్తలు తాజాగా 4కే కెమెరాలో రికార్డ్ చేశారు. ట్రన్స్‌పరెంట్‌గా ఉండే తల, గుండ్రంగా ఉబ్బిన తలతో ఉన్నశరీర నిర్మాణం, అసాధారణమైన గ్రీన్ కలర్ కళ్లతో కనిపించే ఈ చేప పేరు బారెల్‌ఐ. సముద్ర గర్భంలో తేలియాడుతున్న ఈ వింత చేప దృశ్యాలు ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి.

అమెరికాలోని మాంటెరీ బే అక్వేరియం రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులు పసిఫిక్ మహాసముద్రంలో చేపట్టిన పరిశోధన యాత్రలో ఈ చేపను గుర్తించారు. మాంటెరీ కాన్యన్‌కు సుమారు 90 కిలోమీటర్ల దూరంలో ఈ అరుదైన జీవి కనిపించింది. అక్టోబర్ 22న డాక్ రికెట్స్ అనే రిమోట్ ఆపరేటెడ్ వెహికల్ (ూఒఎ) సాయంతో సుమారు 1,970 అడుగుల లోతులో దీన్ని చిత్రీకరించారు.

లోతైన సముద్ర జీవులను గుర్తించడం, వాటి వివరాలను నమోదు చేయడం, అవసరమైన నమూనాలను సేకరించడం లక్ష్యంగా ఈ పరిశోధన సాగింది. ఇందుకోసం శాస్త్రవేత్తలు డేవిడ్ ప్యాకార్డ్ అనే పరిశోధన నౌకను ఉపయోగించారు. దాదాపు ఆరు అంగుళాల పొడవున్న ఈ చేపను పరిశోధకులు 20 నిమిషాల పాటు నిశితంగా పరిశీలించారు. అత్యాధునిక 4కే కెమెరాలతో దాని కదలికలను చిత్రీకరించారు.

పారదర్శకమైన తలే ప్రత్యేక ఆకర్షణ..

ఈ చేప శాస్త్రీయ నామం మాక్రోపిన్నా మైక్రోస్టోమా. దీని తల ట్రన్స్‌పరెంట్‌గా ఉండటంతో తల లోపల ఉన్న ఆకుపచ్చ కళ్లను బయట నుంచి స్పష్టంగా చూడవచ్చు. సాధారణ చేపల మాదిరిగా కాకుండా దీని కళ్ల నిర్మాణం చాలా భిన్నంగా ఉంటుంది. సాధారణంగా 2,000 నుంచి 2,600 అడుగుల లోతులో కనిపిస్తుంది. సముద్రపు లోతుల్లో వెలుతురు చాలా తక్కువగా ఉండటంతో ఇలాంటి జీవులను గుర్తించడం పరిశోధకులకు సవాలుగా మారుతుంది.

తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ కెమెరాకు చిక్కింది..

ఈ అరుదైన చేపను పరిశీలించిన యాత్ర సీనియర్ శాస్త్రవేత్త స్టీవెన్ హాడాక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గతంలో తాను కొన్ని సందర్భాల్లో బారెల్‌ఐ చేపను చూసినప్పటికీ, ఇన్‌స్టిట్యూట్ పరిశోధనా వాహనాలకు 4కే కెమెరాలు అమర్చడానికి ముందు చివరిసారిగా చూశానని తెలిపారు. అంటే దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ ఈ చేపను ఇంత స్పష్టంగా పరిశీలించే అవకాశం లభించిందని వివరించారు. ఈ చేపను చూస్తే ఊహాశక్తి ఉన్న చిన్నారి సృష్టించిన జీవిలా అనిపిస్తుందని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సముద్ర గర్భంలో ఇంకా ఎన్నో అద్భుతమైన జీవులు ఉన్నాయని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వాటి రహస్యాలను తెలుసుకునే అవకాశం పెరుగుతోందని ఈ పరిశోధన మరోసారి చాటిచెబుతోంది.

మోదీని గద్దె దించేసి గుజరాత్‌కు పంపేస్తాం

మొదటి పేజీ తరువాయి...

సీఈసీగా జ్ఞానేశ్ కుమార్‌ను నియమించి ఇప్పటికే దేశంలో 13.5 కోట్ల ఓట్లు తొలగించారని.. రానున్న రోజుల్లో మరో 7కోట్ల ఓట్లు తొలగించి.. దొడ్డిదారిన అధికారంలోకి రావాలని బీజేపీ కుట్ర పన్నుతోందని రేవంత్ ఆరోపించారు. ఓట్ చోరీ ద్వారా మహారాష్ట్ర, బిహార్, బెంగాల్‌లో ఇప్పటికే బీజేపీ లాభపడిందని విమర్శించారు. తెలంగాణ బలాన్ని, గళాన్ని ఢిల్లీలో గట్టిగా వినిపించేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో 15వేల మంది కార్యకర్తలను ప్రత్యేక రైళ్లలో తరలించేందుకు ఏర్పాట్లు చేశామని.. కేంద్రం కుట్రపూరితంగా వ్యవహరించి, రైళ్లను రద్దు చేసిందని తీవ్రంగా ఆక్షేపించారు. "మీరు రైళ్లను ఆపగలిగారేమో కానీ, తెలంగాణ ప్రజల సంకల్పాన్ని ఆపలేకపోయారు. మా బలమైన గళం ముందు మోదీ, అమిత్ షా, సీఈసీ జ్ఞానేశ్ తలవంచక తప్పదు" అని వ్యాఖ్యానించారు. ఉన్నత వర్గాలకే ఓటు హక్కు ఉండాలనేది బీజేపీ మతోన్మాద సిద్ధాంతం అని పేర్కొన్నారు. ప్రజలే పాలకులను ఎన్నుకునేందుకు అప్పట్లో 30కోట్ల జనాభాకు ఓటు హక్కును కల్పించారని వివరించారు. ఉన్నత వర్గాలకే ఓటు హక్కు ఉండాలని అప్పట్లో బీజేపీ మతోన్మాద శక్తులు వాదించాయని.. అయితే దళితులు, గిరిజనులు, బీసీలు, మైనారిటీలకు అంబేడ్కర్ సమాన ఓటు హక్కు అందించారని తెలిపారు. మూడోసారి.. 400 సీట్లతో గనక అధికారంలోకొస్తే రాజ్యాంగాన్ని రద్దు చేసి, రిజర్వేషన్లు ఎత్తివేసి, పేదల ఓటు హక్కును తొలగించాలని మోదీ కుట్ర పన్నారని, ఆ విషయాన్ని గ్రహించిన ప్రజలు 240 సీట్లకే పరిమితం చేశారని చెప్పారు. బీజేపీ చేస్తున్న కుట్రలను ప్రతి ఒక్క కార్యకర్త పల్లెపల్లెకూ చేరవేయాలని పిలుపునిచ్చారు. ఢిల్లీ సభకు దేశంలోనే అత్యధికంగా తెలంగాణ నుంచి భారీ ఎత్తున జన సమీకరణ చేసిన మహేశ్ గౌడ్‌ను రేవంత్ ప్రత్యేకంగా అభినందించారు. కాగా ఓట్ చోరీతో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోస్తూ ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షాలు చరిత్రలో ఎన్నడూ చూడని అరాచకాలకు తెరలేపారని ఆరోపించారు. మోదీ, అమిత్ షాలు సీఈసీ జ్ఞానేశ్‌ను పదవి నుంచి ఇంటికి పంపాలని, దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాగా ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన బాధ్యతగల ఎన్నికల సంఘం.. బీజేపీ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు.

సీఈసీ తమ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం లేదని స్వయంగా కమిషనర్లే పేర్కొనడం పరిస్థితి తీవ్రతకు నిదర్శనమన్నారు. ఐదారేళ్లుగా ఓటర్ల జాబితా అక్రమాలపై రాహుల్ హెచ్చరిస్తున్నారని, ప్రతి నియోజకవర్గంలో 20 వేల నుంచి 25వేల ఓట్లు తొలగించి ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేశారని ఆరోపించారు. ఓట్‌చోరీతోనే కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిందని మంత్రి వాకిటి శ్రీహరి విమర్శించారు. జాబితా నుంచి ఓట్లు తొలగిస్తున్న జ్ఞానేశ్‌కు శిక్షపడక తప్పదని మంత్రి వివేక్ అన్నారు. ఓట్ల చోరీకి పాల్పడిన వారిని కేంద్రం కాపాడుతోందని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఈసీ జ్ఞానేశ్‌ను వెనుకేసుకొచ్చే ప్రయత్నాన్ని మోదీ మానుకోవాలని సూచించారు.

వైతన్నలూ.. అధైర్యపడకండి..

వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే!





మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని ఆరోపించారు. రైతులకు పెట్టుబడి సాయం అందకపోవడం, యూరియా కొరత, విద్యుత్ సమస్యలు, పంటల కొనుగోళ్లలో ఇబ్బందుల కారణంగా అప్పుల భారం పెరిగి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

ఒక్క తలమడుగు మండలంలోనే నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో 108 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు, రైతుబీమా పథకాలతో రైతులకు భరోసా కల్పించామని గుర్తుచేశారు. రైతు ఏ కారణంతో మరణించినా రూ.5 లక్షల రైతుబీమా సాయం 15 రోజుల్లోపు కుటుంబానికి అందేదని, సాగు సమయంలో రైతుబంధు అందించడంతో పాటు పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేసేవారని చెప్పారు.

ప్రస్తుతం యూరియా కొరత, విద్యుత్ సరఫరా సమస్యలు, పత్తి కొనుగోళ్లలో ఇబ్బందులు రైతులను వేధిస్తున్నాయని కేటీఆర్ ఆరోపించారు. కిసాన్ యాప్ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని విమర్శించారు.

రైతు కుటుంబాలను గాలికి వదిలేశారు

రైతులు అప్పుల భారంతో, పంట దిగుబడులు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నా కాంగ్రెస్ నేతలు కనీసం పరామర్శించడానికి రావడం లేదని కేటీఆర్ అన్నారు. రైతు కుటుంబాలను ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశించారని తెలిపారు. అందులో భాగంగానే నాలుగు కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున సాయం అందించినట్లు చెప్పారు.

తలమడుగు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించే వరకు పోరాటం కొనసాగించాలని స్థానిక నాయకులకు కేటీఆర్ సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొన్నందున తెలంగాణ మొత్తాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

రైతుగర్జన సభలో కాంగ్రెస్, బీజేపీలపై ధ్వజం

ఆదిలాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ రైతుగర్జన సభలోనూ కేటీఆర్ కాంగ్రెస్, బీజేపీలపై విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని దివాలా తీయించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు నిలిచిపోయిందని, మరోవైపు ఢిల్లీలో రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రం ప్రతి నెలా 'ఈనాం' పడుతోందని వ్యాఖ్యానించారు. ఆ చెల్లింపులు ఆగితే రేవంత్‌రెడ్డి పదవి రెన్యూవల్ కాదంటూ విమర్శించారు.కాంగ్రెస్, బీజేపీలు తోడుదొంగలని, రెండు పార్టీలు కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నాయని ఆరోపించారు. ప్రతి పేదవాడి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారని, ఆ హామీ అమలైందా అని ప్రశ్నించారు. ఆదిలాబాద్‌లోని సీసీఐ ఫ్యాక్టరీని తుక్కు కింద మార్చి విక్రయిస్తున్నారని విమర్శించారు.

బీజేపీకి ఓటు వేయడం వల్ల గత 13 ఏళ్లలో రాష్ట్రానికి ఏమైనా మేలు జరిగిందా అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రధాని మోదీ తెలంగాణకు ఒక్క జాతీయ ప్రాజెక్టు కూడా ఇవ్వలేదని, మెడికల్ కాలేజీలు, జాతీయ విద్యాసంస్థలు ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్ నేతలు తెలంగాణలో పరస్పరం విమర్శలు చేసుకుంటూ.. ఢిల్లీలో కలిసిపోతున్నారని అన్నారు.

విహారిక కాలనీలో ఉచిత వైద్య శిబిరం...

మేడిపల్లి నవంబర్ 1(ప్రజాకలం న్యూస్)

అభినవ్ ఐ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో విహారిక కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద ఆదివారం ఏర్పాటుచేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు.ఈ శిబిరంలో కంటి పరీక్షలు,బీపీ, షుగర్,దంత పరీక్షలతో పాటు జనరల్ ఫిజీషియన్ వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి బండారి రవీందర్, విహారిక కాలనీ ట్రెజరర్ యాదగిరి గౌడ్,మదన్ మోహన్ రెడ్డి, బండారు స్వామి, పరమేష్,రామ నర్సయ్య,సేటు తదితరులు పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య సేవలు అందించిన అభినవ్ ఐ కేర్ హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్య బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజారోగ్యమే ప్రగతికి పునాది -- ఆరోగ్యమే మహాభాగ్యం



ఢిల్లీ రాంలీలా మైదానంలో 'ఓట్ బచావో -- దేశ్ బచావో'

కాంగ్రెస్ భారీ నిరసనలో పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్

మేడ్చల్/మేడిపల్లి నవంబర్ 1(ప్రజాకలం ప్రతినిధి)

ఏఐసీసీ పిలుపు మేరకు దేశ రాజధాని ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించిన ఓట్ బచావో -- దేశ్ బచావో' భారీ నిరసన కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పరిరక్షణ,ఓటు హక్కు రక్షణ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉద్యమానికి తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింహులు యాదవ్,మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పీర్జాదిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో పాటు నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్ల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అంబర్‌పేట్ నూతన సిఐ కొత్తపల్లి ముత్తును మర్యాద పూర్వకంగా కలిసిన టియుజేపసి నాయకులు...

అంబర్‌పేట్ నవంబర్ 1(ప్రజాకలం న్యూస్)

అంబర్ పేట్ పోలీస్ స్టేషన్ నూతన సిఐ కొత్తపల్లి ముత్తు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అంబర్‌పేట్ నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు శనివారం వారిని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టియుజేఏసి అధ్యక్షులు బోయ, వేంకటరమణ, భానుప్రకాశ్,నవీన్ ముదిరాజ్,రాజ్ కుమార్,సి దేవానంద్,పెంటం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో ఘనంగా హత్తిరాం బాలాజీ 497వ ఆరాధన ఉత్సవాలు

-నవంబర్ 5, 6 తేదీల్లో వేడుకలు..

బంజారా సమాజం పెద్ద సంఖ్యలో పాల్గొనాలి

- ధరావత్ చంద్ర భాను నాయక్

బీబీనగర్, నవంబర్ 01 (ప్రజాకలం): బంజారా సమాజ ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ హత్తిరాం బాలాజీ 497వ ఆరాధన ఉత్సవాలను నవంబర్ 5, 6 తేదీల్లో తిరుమలలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని శ్రీ హత్తిరాం బాలాజీ మఠంలో శ్రీశ్రీశ్రీ హత్తిరాం బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యుడు ధరావత్ చంద్ర భాను నాయక్ మాట్లాడుతూ.. బంజారా సమాజానికి ఆరాధ్య దైవమైన హత్తిరాం బాలాజీ ఆరాధన ఉత్సవాలు ఆధ్యాత్మిక సంప్రదాయాలకు, సంస్కృతి పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి ఉత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ పవిత్ర వేడుకలకు అధికారులు, బంజారా సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువతతో పాటు బంజారా సమాజానికి చెందిన ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని ధరావత్ చంద్ర భాను నాయక్ పిలుపునిచ్చారు.



Published from Telangana and Andhra Pradesh
PRGI NO.TELTEL/2010/33275
ఎడిటర్- కలకొండ రామకృష్ణ
ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily - దైనిక్ ప్రజాపత్రిక

కుటీర పరిశ్రమలు ఏర్పాటు కోసం యువత ముందుకు రావాలి



మహేశ్వరం, నవంబర్ 01, (ప్రజా కలం):

కుటీర పరిశ్రమలు ఏర్పాటు కోసం యువత ముందుకు రావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.మహేశ్వరం పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్సీఎం ఆక్వా ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ కుటీర పరిశ్రమ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ పరిశ్రమను మహేశ్వరం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సబితమాట్లాడుతూ పట్టణాలు,గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి చిన్న తరహా పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు ఏర్పాటు కావడం అభినందనీయమని అన్నారు.

స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటైతే ఆయా ప్రాంతాల అభివృద్ధికి దోహదపడటంతో పాటు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా ఆర్థికంగా ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఆర్సీఎం ఆక్వా పరిశ్రమ ద్వారా కొంతమందికైనా ఉపాధి లభించనుండటం సంతోషకరమైన విషయమని, పరిశ్రమ నిర్వాహకులు భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మహేశ్వరం పట్టణ కేంద్రంలో ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ పరిశ్రమ ఏర్పాటు చేయడం ద్వారా స్థానికంగా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి సరఫరా అందుబాటులోకి రావడంతో పాటు,పరిశ్రమ నిర్వహణలో పలువురికి ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఏర్పడిందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కంపెనీ చైర్మన్ రెవెల్లి చంద్రమౌళి, మేనేజింగ్ డైరెక్టర్ రెవెల్లి రామారావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగులూరి తేజకృష్ణ తో పాటు రెవెల్లి కుటుంబ సభ్యులు, బంధువులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారికి ఘనంగా స్వాగతం పలికారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మహేశ్వరం పట్టణ సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ రమేష్, కర్రోళ్ల చంద్రయ్య, పోల్కం బాలయ్య, కడమోని ప్రభాకర్,ఆనందం, సమీర్, హర్షగూడ మాజీ ఉప సర్పంచ్ రవి నాయక్, తుక్కుగూడ యువ నాయకుడు సామెల్ రాజు,బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు, రెవెల్లి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



చిన్న తరహా పరిశ్రమలతోనే యువత కు ఉపాధి అవకాశాలు
మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
మహేశ్వరంలో ఆర్సీఎం ఆక్వా ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



అన్నోజిగూడలో వైభవంగా బోడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

కందుకూరు, నవంబర్ 01 , (ప్రజా కలం) :

రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం, అన్నోజిగూడ, తిమ్మాయిపల్లి గ్రామాల్లో అత్యంత వైభవంగా నిర్వహించిన త్రయాహ్నిక దీక్షతో కూడిన పవిత్ర శ్రీ శ్రీ శ్రీ శీతల బోడ్రాయి (నాభిశిల) ప్రతిష్ఠ మహోత్సవ బోనాల పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా ముగిశాయి.మూడు రోజుల పాటు జరిగిన ఈ ప్రతిష్ఠాపన వేడుకల్లో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారి నాభిశిలను ప్రతిష్ఠించారు. అనంతరం భక్తులు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ వేడుకల్లో కాకి దశరథ్ , గోరెంక రామకృష్ణ, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బడంగ్‌పేట్ బస్టాప్‌లో కొనసాగుతున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ నమోదు

డివిజన్ అధ్యక్షుడు పవన్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం

పెద్ద ఎత్తున పాల్గొన్న యువత

మహేశ్వరం నవంబర్ 01, (ప్రజా కలం):

రానున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని బడంగ్‌పేట్ బస్టాప్ డివిజన్‌లో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది.డివిజన్ ప్రెసిడెంట్ పవన్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి బస్టాప్ పరిధిలోని పలు కాలనీలు, వాణిజ్య సముదాయాల్లో పర్యటించి పట్టభద్రులను కలిసి ఓటర్ నమోదు ప్రాముఖ్యతను వివరించారు.ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని, విద్యావంతుల గొంతుకను శాసన మండలిలో వినిపించేందుకు పట్టభద్రుల ఓటు ఎంతో కీలకమని నాయకులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గుర్రం మల్లారెడ్డి, యాదగిరి, బాగారు ప్రభాకర్, రేసు నర్సింహారెడ్డి, బెల్దే రాజు, తీగల సురేందర్ రెడ్డి, శశిధర్, భీంరాజ్, శ్రీను, జగన్, శివ, చిన్న, భరత్, సాయిలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పట్టభద్రుల నుండి విశేష స్పందన లభిస్తోందని, ఈ నమోదు ప్రక్రియను మరింత ముమ్మరంగా కొనసాగిస్తామని డివిజన్ అధ్యక్షుడు పవన్ తెలిపారు.

గజ్వేల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

పంట నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం అందించాలి

బీజేపీ మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్ డిమాండ్

గజ్వేల్, నవంబర్ 1 (ప్రజా కలం ప్రతినిధి):



గజ్వేల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు మండలాల జాబితాలో గజ్వేల్ మండలానికి చోటు కల్పించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.కరువు మండలాల ఎంపికకు అనుసరించిన ప్రాతిపదిక ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు.గజ్వేల్ మండలంలోని పలు గ్రామాల్లో పంటలను పరిశీలిస్తే 60 శాతానికి పైగా పంట నష్టం జరిగిన పరిస్థితి కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా సరిపడా నీరు అందక వరి పంటలో సగానికి పైగా ఎండిపోయిందని తెలిపారు.సరైన సమయంలో వర్షాలు కురవక వరి,పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని,పత్తి రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆరుగాలం శ్రమించి పంటలు సాగు చేసిన రైతులు ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించి గజ్వేల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంతో పాటు,నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు వంజరి రాజు,దాతరపల్లి సర్పంచ్ దివ్యరాజు,జిల్లా కౌన్సిల్ సభ్యులు మన్నె శేఖర్,మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప స్వామి,బారు అరవింద్,మండల నాయకులు నరేష్ గౌడ్,మహేందర్,నవీన్,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌నినో ప్రభావంపై ప్రజల్లో అవగాహన

మీర్‌పేట్ లో బిఎంవై ట్రస్ట్ భారీ ర్యాలీ

పార్టీలకు అతీతంగా కరువు నివారణ కోసం

ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

బిఎంవై ట్రస్ట్ వ్యవస్థాపకులు బాచనమోని ముఖేష్ యాదవ్

మహేశ్వరం , నవంబర్ 01 (ప్రజా కలం) :

ఎల్‌నినో ప్రభావం, రాబోయే కరువు పరిస్థితులు, నీటి కొరతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జీహెచ్ఎంసీ బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని మీర్‌పేట్ డివిజన్‌లో బిఎంవై ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు.బిఎంవై ట్రస్ట్ వ్యవస్థాపకులు బాచనమోని ముఖేష్ యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని మీర్‌పేట్, జిల్లెలగూడ కాలనీల్లో ప్లకార్డులు చేతబట్టి ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు నీటి సంరక్షణ, కరువు నివారణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసిఫిక్ మహాసముద్రంలోని మధ్య, తూర్పు ప్రాంతాల్లో సముద్రపు నీటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే పెరగడాన్ని ఎల్‌నినో అంటారని, దీని ప్రభావంతో భారతదేశంలో రుతుపవనాల వర్షాలు తగ్గి, అధిక ఉష్ణోగ్రతలు, నీటి కొరత, కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని వివరించారు.సమాజం ఎదుర్కొనే సమస్యలపై ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, శుక్ర, శనివారాల్లో ఆయా కాలనీల్లో పర్యటిస్తూ ప్రజలకు పాంపెట్లు పంపిణీ చేసి ఎల్‌నినో ప్రభావంపై అవగాహన కల్పించామని తెలిపారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతంలో మార్పులు సంభవించి నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ఇప్పటి నుంచే నీటి పొదుపు, వర్షపు నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని కోరారు.బిఎంవై ట్రస్ట్ కేవలం ఒక సంస్థగా కాకుండా సమాజ శ్రేయస్సు కోసం ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే వేదికగా పనిచేస్తుందని, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఇలాంటి సామాజిక అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని యువతకు, ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బద్దుల రాజు యాదవ్, వేముల వంశీ గౌడ్, షేక్ ఫరూక్, కొరిగంజ శేఖర్, బిల్ మల్లికార్జున్ యాదవ్, బిల్ శివ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై కుట్రలను సహించేది లేదు..

ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ సమరశంఖం.. ఢిల్లీ నిరసనలో నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు, నవంబర్ 1(ప్రజా కలం ప్రతినిధి) :



ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. అధికారం కోసం ప్రజాస్వామ్యాన్ని బలిచేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఏఐసీసీ పిలుపు మేరకు నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటు కాపాడండి, దేశాన్ని కాపాడండి భారీ నిరసన కార్యక్రమంలో నీలం మధు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశాల్లోనూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను బలహీనపరుస్తోందని విమర్శించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల హక్కులకు భంగం కలగకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగాలని, ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల ఓటు హక్కును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్రజల గొంతుకను అణచివేయాలని చూస్తే కాంగ్రెస్ మరింత బలంగా పోరాడుతుందని హెచ్చరించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సాగుతున్న ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమానికి ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు అండగా నిలవాలని నీలం మధు కోరారు.

వైభవంగా కార్యసిద్ధి ఆంజనేయ స్వామి ఆలయ మూడవ వార్షికోత్సవం

- ప్లాస్టిక్ రహితంగా అన్నప్రసాద వితరణ..
- పర్యావరణ పరిరక్షణకు ఆలయ కమిటీ ప్రాధాన్యం
- భక్తుల ఆదరణతో దినదినాభివృద్ధి చెందుతున్న కార్యసిద్ధి ఆంజనేయ స్వామి ఆలయం



గజ్వేల్, నవంబర్ 1 (ప్రజా కలం ప్రతినిధి):

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని పాండవుల చెరువు కట్టపై కొలువుదీరిన శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామి దేవాలయ మూడో వార్షికోత్సవ వేడుకలు ఆదివారం భక్తుల జయజయధ్వానాల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు,విశేష హోమ కార్యక్రమాలను అర్చకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా స్టీల్ ప్లేట్లు,గ్లాసులను వినియోగించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ప్లాస్టిక్ రహితంగా కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా ఆలయ కమిటీ పర్యావరణ హిత సందేశాన్ని అందించింది.ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు గుంటుకు భిక్షపతి,ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, కోశాధికారి దూబకుంట రుక్మయ్య మాట్లాడుతూ గత మూడేళ్లుగా భక్తుల సహకారం, ఆదరణతో ఆలయం దినదినాభివృద్ధి చెందుతోందన్నారు.స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారని,ఈ క్షేత్రం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఆలయ అభివృద్ధికి భక్తులు,పట్టణ ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు.వార్షికోత్సవ పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించిన ఆలయ అర్చకులు సాయి పంతులు,గజ్వేల్ పట్టణ ప్రముఖ పురోహితులు నంద బాల శర్మలకు ఆలయ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పద్మాబాయి నర్సింగరావు, కౌన్సిలర్లు గోలి మమత సంతోష్, గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్,బొగ్గుల స్వప్న,సురేష్, ఆలయ ఉపాధ్యక్షులు జంగం వెంకట్ గౌడ్,గంగిశెట్టి రాజు,ఆర్జనైజింగ్ సెక్రటరీ గంగిశెట్టి కృష్ణ,కమిటీ కార్యదర్శులు,సభ్యులు,మాజీ అధ్యక్షుడు మామిడి రాములు, నాయకులు బుక్క ర మేష్, నాగ రాజు నేత , ఆ ర్. కే. శ్రీనివాస్, బ ల కుమార్ సుంకరి, బొమ్మ రమణ,హనుమంతు, స్థానిక ప్రజాప్రతినిధులు,పట్టణ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

స్ట్రోక్‌పై అప్రమత్తతే ప్రాణరక్ష..

- బీరంగూడలో వేద ఆసుపత్రి ఆధ్వర్యంలో అవగాహన వాక్‌థాన్
- ప్రారంభించిన పరమేష్ యాదవ్..

పటాన్‌చెరు, నవంబర్ 1(ప్రజా కలం ప్రతినిధి) :



పక్షవాతం (స్ట్రోక్) ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, వ్యాధి లక్షణాలను ముందుగానే గుర్తించి సకాలంలో వైద్యం పొందేలా చైతన్యం కల్పించేందుకు బీరంగూడలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రపంచ పక్షవాత నివారణ దినోత్సవం సందర్భంగా శ్రీ వేధ ఆసుపత్రి ఆధ్వర్యంలో చేపట్టిన వాక్‌థాన్ ప్రజల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక సందేశాన్ని అందించింది.రామచంద్రపురం డివిజన్ పరిధిలోని బీరంగూడలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వేధ ఆసుపత్రి నుంచి ప్రారంభమైన వాక్‌థాన్ బీరంగూడ గుట్ట కమాన్ వరకు కొనసాగి తిరిగి ఆసుపత్రి వద్ద ముగిసింది. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, పక్షవాతం లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సహాయం పొందాలని సూచించారు. సకాలంలో చికిత్స అందిస్తే ప్రాణాపాయంతో పాటు దీర్ఘకాలిక వైకల్యం ముప్పును తగ్గించవచ్చని తెలిపారు. పరమేష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్యులు చేస్తున్న సేవలు అభినందనీయమని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ వైద్యుల సూచనలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి ఎండీ డాక్టర్ అరవింద్ రెడ్డి, డాక్టర్ నరేష్, తంట కృష్ణకాంత్, పలువురు వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

గ్రామదేవత ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో చల్లగా ఉండాలి

ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

అన్నోజిగూడలో ఘనంగా శీతల బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం

కందుకూరు, నవంబర్ 01,(ప్రజా కలం):



మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం అన్నోజిగూడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శీతల బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో జరిగింది.ఈ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ, గ్రామ దేవత అయిన బొడ్రాయి తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ దేవత కృపతో అన్నోజిగూడ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని తెలిపారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య, భక్తుల జయజయధ్వానాల నడుమ బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ వార్డు సభ్యుడికి రూ.2 లక్షల ఎల్వోసి చెక్కు అందజేత

మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం , నవంబర్ 01, (ప్రజా కలం):



67వ మంఖాల్ డివిజన్ హర్షగూడ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు ఇస్లావత్ రవి నాయక్ తండ్రి భద్రు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వారి ఆపరేషన్ కు సహాయంగా మన ప్రియతమ నాయకురాలు, మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రోత్సాహంతో రూ.2,00,000 (రెండు లక్షల రూపాయల) ఎల్వోసి , సీఎం సహాయ నిధి చెక్కును సబితా ఇంద్రారెడ్డి అందజేశారు. హర్షగూడ మాజీ ఉప సర్పంచ్ రవి నాయక్ సహకారంతో బాధిత కుటుంబానికి ఈ చెక్కును అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు రాజు నాయక్, మాజీ బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వర్తయ్య సురేష్ నాయక్, యువ నాయకుడు రామావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలు

కేక్ కటింగ్‌తో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహణ

మల్కాజిగిరి, నవంబరు 1 (ప్రజా కలం ప్రతినిధి):



మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని పీవీఎన్ కాలనీ ఫ్యూచర్ ఫౌండేషన్‌లో ఘనంగా నిర్వహించారు. జీవీఎన్వీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి పలువురికి భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మైనంపల్లి రోహిత్ రావు ఆయురారోగ్యాలతో, ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తూ రాజకీయంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాబు, శంకర్ రావు, కన్నా, శ్రీరామ్ యాదవ్, భాస్కర్, యాదగిరి, రాజు, శ్రీధర్, సాయి,స్వామి,గణేశ్, సలీమ్,ఉపేందర్, వాజిద్,అక్తర్,లఖన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుల కోసం ఢిల్లీలో కాంగ్రెస్ సమరం

దామోదర రాజనర్సింహతో కలిసి పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్

పటాన్‌చెరు, నవంబర్ 1(ప్రజా కలం ప్రతినిధి) :



ఓటర్ల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త పోరాటానికి శ్రీకారం చుట్టింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ,ఓట్ బచావ్,దేశ్ బచావ్' నినాదంతో ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఏఐసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి సభలో పాల్గొని ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం గళమెత్తారు ఓటర్ల హక్కులను హరించే చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నిరసనలో పాల్గొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు, రాజ్యాంగ విలువలకు విఘాతం కలిగించే పరిణామాలను సహించేది లేదని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని పేర్కొన్నారు.

Published from Telangana and Andhra Pradesh
PRGI NO.TELTEL/2010/33275
ఎడిటర్- కలకొండ రామకృష్ణ
ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily జాతీయ దినపత్రిక

చివరికు మనిద్దరమే మిగులుతాం

ఎండపల్లి, నవంబర్ 01 : (ప్రజా కలం ప్రతినిధి) :
జీవితం మొదలయ్యే రోజుల్లో మన చుట్టూ ఎంతమంది ఉంటారో ఇల్లు నవ్వులతో, మాటలతో, సందడితో నిండిపోతుంది. పిల్లల అల్లరులు బంధువుల రాకపోకలు స్నేహితుల సరదాలు పండుగల హడావిడి మన జీవితాన్ని రంగులతో నింపేస్తాయి. కానీ కాలం తన పని తాను చేసుకుంటూ ముందుకు సాగుతుంది.



కూతుళ్లు పెళ్లి అయి మహాలక్ష్మి లా తమ కొత్త ఇంటికి వెళ్లిపోతారు. కొడుకులు చదువులు, ఉద్యోగాలు, బాధ్యతలు, పిల్లల భవిష్యత్తు అంటూ తమ జీవితాల్లో నిమగ్న మైపోతారు. బంధువులు, స్నేహితులు ఎవరి జీవితం వారిది అవుతుంది. ఫోన్ కాల్స్ తగ్గిపోతాయి కలుసు కునే సందర్భాలు అరుద వుతాయి ఒకప్పుడు సందడిగా ఉన్న ఆ పెద్ద ఇల్లు నెమ్మదిగా నిశ్శబ్దంతో నిండిపోతుంది. అప్పుడు ఒకరి అడుగుల శబ్దానికి మరొకరు ఎదురుచూస్తూ ఒకరి దగ్గుకు మరొకరు కల వరపడుతూ ఒకరి మందులు మరొకరు గుర్తు చేస్తూ ఒకరి ఒంటరి తనానికి మరొకరు తోడుగా నిలుస్తూ చివరికు మనిద్ద రమే మిగులుతాం! కాలం మిగిల్చే నిజాలు ఇప్పుడే జీవిద్దాం! మాట్లాడుకో వాల్సింది ఇప్పుడే

మాట్లా దుకుందాం మనసులో మాటలు దాచు కుంటూ కాలం గడిపేయొద్దు రేపు చెవులు బలహీనపడ వచ్చు జ్ఞాపకాలు మసక బార వచ్చు చెప్పాలనుకున్న మాటలు చెప్పకుండానే మిగిలిపోవచ్చు కాబట్టి ఈరోజే మనం మనసు విప్పి మాట్లాడుకుందాం. నవ్వుకుందాం గతాన్ని గుర్తుచేసుకుందాం మన ప్రేమను మాటల్లో పెట్టు కుందాం ఒకరికొకరం ఆస రాగా నిలుద్దాం ఇప్పుడున్న బలం, ఇప్పుడున్న ఆరోగ్యం, ఇప్పుడున్న సమయం ఇవి శాశ్వతం కావు చేతిలో బలం ఉన్నప్పుడే కలిసి నడుద్దాం. పార్కుల్లో కూర్చొని కబుర్లు చెప్పుకుందాం. ఒకే కప్పు టీని పంచుకుందాం. ఎందుకంటే రేపు ఒకరి కళ్లజోడు వెతికేది మరొకరే ఒకరి చేతికర్ర అందించేది మరొకరే కోపాలను ఇక్కడే వదిలేద్దాం జీవితం చాలా చిన్నది అహంకారాలతో మాటల యుద్ధాల తో మౌనాలతో మన మధ్య దూరాలు పెంచుకోవద్దు. నేను కోపంగా ఉంటే నువ్వు నన్ను శాంతింపజేయి నువ్వు అలిగితే నేను నిన్ను నవ్విస్తాను ఎందుకంటే చివరికి క్షమించుకోవడానికి కూడా మనిద్దరమే ఉంటాం. ప్రేమను ఇప్పుడే చూపిద్దాం వయసు పెరుగుతుంది జుట్టు నెరుస్తుంది ముఖంపై ముడతలు పడతాయి కానీ నిజమైన ప్రేమ మాత్రం ఎప్పటికీ ముసలితనాన్ని అంగీకరించదు. వణికే ఆ చేతులనుపట్టుకుని నేనున్నాను అని చెప్పే ధైర్యం చివరి వరకు నిలిచే ఆప్యాయత అదే అసలైన దాంపత్యం. సేవ చేయ గలిగే ప్రేమే గొప్పది ప్రేమ అంటే కేవలం పూలు ఇవ్వడం కాదు మాటలు చెప్పడం కాదు ప్రేమ అంటే తలకు నూనె రాయడం మందులు సమయానికి ఇవ్వడం జబ్బు పడితే మంచం పక్కన కూర్చో వడం కాళ్లకు నొప్పి ఉంటే మర్దన చేయడం వృద్ధాప్యంలో సేవ చేయగలిగే అసలైన ప్రేమే నిజమైన ప్రేమ. గుండె చప్పుడు వినే తోడుగా ప్రతి ఉదయం కళ్లు తెరిచిన వెంటనే నువ్వు బాగున్నావా? అని అడిగే మనిషి ఉండటం అదృష్టం. జ్వరం వచ్చినపుడు నుదుటిపై చేయి వేసి జ్వరం చూసేదే అసలైన ప్రేమ గుండె చప్పుడు విని భయపడేది మన కన్నీళ్లను చూసి తట్టు కోలేనిది జీవిత భాగస్వామి మాత్రమే. సాయంత్రం ఏకాంతం లో నిజమైన బంధం కనిపిస్తుంది పిల్లలందరూ తమ జీవితాల్లో బీజీ అయి పోయాక ఆ నిశ్శబ్దమైన ఇంట్లో పాత ఫోటో ఆల్బామ్‌లు చూస్తూ చిన్న చిన్న జ్ఞాపకాలు గుర్తు చేసుకుని నవ్వుకుంటూ ఒకే కప్పు కాఫీని పంచుకుంటూ గడిపే ఆ క్షణాలే జీవితంలో నిజమైన సంపద ఆఖరి క్షణంలో కూడా తోడు నిలిచేది మనిద్దరమే జీవిత ప్రయాణం ఎప్పటికైనా ముగుస్తుంది ఇద్దరిలో ఒకరు ముందుగా వెళ్లాల్సిన రోజు వస్తుంది. ఆ రోజు కన్నీళ్లు తుడుస్తూ వణుకుతున్న చేతిని పట్టుకుని గుండె నొప్పిని దాచుకుంటూ ధైర్యంగా ఉండు నేను వస్తున్నాను అని చెప్పే మనిషి జీవిత భాగస్వామి మాత్రమే జీవిత సత్యం సంపాదించిన డబ్బు కట్టిన ఇల్లు కొన్న కార్లు పిల్లలు ఇవన్నీ జీవితంలో ఒక భాగమే కానీ చివరి శ్వాస వరకు మన నవ్వులను, బాధలను, ఒంటరితనాన్ని పంచుకునే మనిషి జీవిత భాగస్వామి మాత్రమే ఒక చిన్న విజ్ఞప్తి మీ జీవిత భాగస్వామిని గౌరవించండి ప్రేమను మాటల్లో చెప్పండి సమయం కేటాయించండి

చిన్న చిన్న జ్ఞాపకాలను నెమరు వేస్తూ ఆ ముదుసలి దంపతులు ముందుకు సాగారు.



మాజీ మంత్రి హరీష్ రావుకు ఘన స్వాగతం

పెద్దపల్లి,నవంబర్ 01:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)
బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత,శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్,మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు పెద్దపల్లి పట్టణంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి.ఆదివారం పెద్దపల్లి పట్టణానికి చేరుకోగా,స్థానిక బస్టాండ్ కూడలి వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ఎదురేగి సాదర ఆహ్వానం పలికారు.పెద్దపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్,మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నేతృత్వంలో పార్టీ ప్రతినిధులు హరీష్ రావుకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం హరీష్ రావు స్థానిక నాయకులు,కార్యకర్తలను పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు,మండల,పట్టణ స్థాయి ముఖ్య నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పార్కింగ్ లో ఉన్న కారులో చెలరేగిన మంటలు

థియేటర్ సిబ్బంది అప్రమత్తతతో తప్పిన భారీ అగ్నిప్రమాదం

పెద్దపల్లి,నవంబర్ 01:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) :
పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని సంగీత థియేటర్‌లో ఆదివారం సాయంత్రం ఫస్ట్ షో సమయంలో తృటిలో పెను ప్రమాదం తప్పింది. థియేటర్‌లో ప్రదర్శితమవుతున్న ఆదర్శ కుటుంబం సినిమాను తిలకించేందుకు వచ్చిన ప్రేక్షకుడు హరీష్ కుమార్ తన కారును థియేటర్ ఆవరణలోని పార్కింగ్ స్థలంలో నిలిపారు.అయితే ఇంజన్ తీవ్రంగా వేడెక్కడంతో ఒక్కసారిగా కారు బోనెట్ భాగం నుంచి పొగలు కమ్ముకుని క్షణాల్లో మంటలు చెలరేగాయి.పార్కింగ్ వద్ద ఇతర వాహనాలు కూడా భారీ సంఖ్యలో ఉండటంతో ఒక్కసారిగా అక్కడ తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.ఈ క్రమంలో మంటలను గమనించిన థియేటర్ సిబ్బంది ఏమాత్రం ఆలస్యం చేయకుండా అత్యంత చాకచక్యంగా,సమయస్ఫూర్తితో అప్రమత్తమయ్యారు.వెంటనే థియేటర్‌లో అందుబాటులో ఉన్న అగ్నిమాపక సిలిండర్లను తీసుకొచ్చి శ్రమించి మంటలను పూర్తిగా అదుపు చేశారు.సిబ్బంది సకాలంలో వేగంగా స్పందించడంతో కారు పూర్తిగా అగ్నికి ఆహుతి కాకుండా రక్షించబడటంతో పాటు పక్కనే పార్క్ చేసి ఉన్న ఇతర వాహనాలకు మంటలు వ్యాపించకుండా నివారించగలిగారు.వారి అప్రమత్తత వల్ల భారీ ఆస్తి నష్టంతో కూడిన పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.ఆపద సమయంలో తక్షణమే స్పందించి తన కారును,ఇతర వాహనాలను కాపాడినందుకు గాను కారు యజమాని హరీష్ కుమార్‌తో పాటు ప్రేక్షకులు థియేటర్ యాజమాన్యానికి, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



ఆధ్యాత్మిక చింతనతోనే సమాజ హితం

సచ్చిదానంద స్వామిని దర్శించుకున్న మంత్రి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే,ఎస్పీ

పెద్దపల్లి,నవంబర్ 01:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) :
అవధూత దత్త పీఠాధిపతి పరమపూజ్య గణపతి సచ్చిదానంద స్వామిజీ పర్యటన సందర్భంగా జిల్లాలోని మంథని,ధన్వాడ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.ఈ శుభ పర్యటనలో భాగంగా రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ఆశీస్సులు అందుకున్నారు.అనంతరం స్థానిక శివకిరణ్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఆధ్యాత్మిక సదస్సులో వారు సంప్రదాయ బద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా స్వామివారు బోధించిన అనుగ్రహ భక్తి ప్రవచనాలను ప్రజాప్రతినిధులు,భక్తులు ఏకాగ్రతతో ఆలకించారు.ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత,సమాజ హితం చేకూరుతాయని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మేయర్,మున్సిపల్ చైర్మన్,పలువురు ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ ముఖ్య నేతలు,ఆశ్రమ ప్రతినిధులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాల ప్రచారమే లక్ష్యంగా ఆదివారం స్మరణ

- *అంబేద్కర్ భావజాలాన్ని యువతలో విస్తృతంగా చాటాలి*
- *డిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్*

జగిత్యాల ప్రతినిధినవంబర్ 1(ప్రజా కలం):
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, యువతలో విద్యా చైతన్యం పెంపొందించడం, సమానత్వం, సామాజిక న్యాయంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న అంబేద్కర్ స్మరణ కార్యక్రమం జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా జరిగింది. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, డిక్కీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మునీరుద్దీన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మునీరుద్దీన్ మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశానికే కాకుండా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన మహానాయకుడని కొనియాడారు. ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని అన్నారు. రాజ్యాంగాన్ని వక్రీకరించే ప్రయత్నాలను ప్రజలంతా ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. డిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతూ, సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం అనే విలువలను సమాజానికి అందించిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన ఆయన, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని చాటిచెప్పారని అన్నారు. అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలు భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు యువతలో విద్యా చైతన్యం పెంపొందించేందుకు ప్రతి ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అంబేద్కర్ జీవిత చరిత్ర, సిద్ధాంతాలను తెలుసుకునేందుకు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు చిత్తరి ప్రభాకర్, అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి నక్కమల లక్ష్మీనారాయణ, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం పట్టణ కార్యదర్శి కంటి అంజయ్య, సుంకరపల్లి అశోక్, దోమల గంగారాం, గుడిసెల అశోక్, రాజు సార్, తన్నీరు నారాయణ, పులి గోవర్ధన్, రుద్ర మనోహర్, సంఖ్య మహేశ్, దాసరి లచ్చయ్య, హరి, అలీ, బొల్లం ప్రభాకర్, ధూమాల రాజం తదితర అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.



జనం మెచ్చిన నాయకుడు పి.టి. స్వామి

గోదావరిఖని సంస్మరణ సభలో కన్నీటి వీడ్కోలు

పెద్దపల్లి,నవంబర్ 01:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) :
ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పి.టి.స్వామి సంస్మరణ సభ ఆదివారం గోదావరిఖనిలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్,మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌లతో కలిసి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దాసరి మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా పి.టి.స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి,ప్రజా సమస్యల పరిష్కారానికి పి.టి.స్వామి నిరంతరం కృషి చేశారని కొనియాడారు.అనంతరం పి. టి. స్వామి కుటుంబ సభ్యులను ప రామ ర్శించిన దాసరి మనోహర్ రెడ్డి,తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కష్ట సమయంలో పార్టీ శ్రేణులు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు.ఈ సంస్మరణ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,పి.టి.స్వామి కుటుంబ సభ్యులు,పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.



సౌదీలో గుండెపోటుతో
అయిలాపూర్ వాసి మృతి

పార్థివదేహం స్వగ్రామానికి చేరేందుకు అండగా నిలిచిన డబ్ల్యూఏసి సభ్యులు
తెలంగాణ ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి నవంబర్ 1 (ప్రజా కలం):



కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన సాయి ప్రసాద్ సౌదీ అరేబియాలోని రియాద్‌లో గుండెపోటుతో మృతిచెందారు.కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న ఆయన ఆకస్మిక మరణంతో భార్య, ఇద్దరు చిన్న కుమారులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.సాయిప్రసాద్ పార్థివదేహాన్ని స్వగ్రామానికి తరలించేందుకు డబ్ల్యూ ఎ సి సభ్యులు మహమ్మద్ ఫారూక్ బృందం, బడుగు లక్ష్మణ్, అబ్దుల్ రఫీక్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కంపెనీ యాజమాన్యం, భారత రాయబార కార్యాలయ సహకారంతో అవసరమైన పత్రాల ప్రక్రియను పూర్తి చేశారు.అంతేకాకుండా విమానాశ్రయం నుంచి అయిలాపూర్‌లోని స్వగ్రామానికి పార్థివదేహాన్ని తరలించేందుకు ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా మృతదేహాన్ని స్వగ్రామానికి చేర్చేందుకు సహకరించిన జి డబ్ల్యూ ఎ సి సభ్యులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలి..

సాయిప్రసాద్ కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం తక్షణమే రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి, విదేశాల్లో మరణించే కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని కోరారు.గల్ఫ్ కార్మికుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రత, పునరావాసం కోసం సమగ్ర ఎన్నారై పాలసీని రూపొందించి అమలు చేయాలని మహమ్మద్ ఫారూక్ ప్రభుత్వాన్ని కోరారు.

ప్రజానేత లక్ష్మారెడ్డి సేవలు చిరస్మరణీయం

35వ వర్ధంతి వేళ ఘనంగా నివాళులర్పించిన గ్రామస్తులు
జెడ్పీ హెచ్ఎస్ విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ

మెట్ పల్లి రూరల్, నవంబర్ 01:(ప్రజా కలం) : మెట్ పల్లి మండలం మూడు బొమ్మల మేడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్, ఇబ్రహీం పట్నం మండల మాజీ ఉపాధ్యక్షులు అమరజీవి గడ్డం లక్ష్మారెడ్డి సేవలు చిర స్మర ణీయ మ ని గ్రామ ప్రముఖులు కొనియాడారు. లక్ష్మారెడ్డి 35వ వర్ధంతిని పురస్కరించుకుని గ్రామంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి గ్రామస్తులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. సర్పంచ్‌గా మేడిపల్లి గ్రామాభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారని, నిరంతరం ప్రజాసేవలో ఉంటూ మండల స్థాయి ప్రజాప్రతినిధిగా ఎదిగారని గుర్తు చేసుకున్నారు. నేడు ఆయన జీవించి ఉంటే ఉన్నత రాజకీయ శిఖరాలను అధిరోహించేవారని, నక్సలైట్ల చేతిలో ప్రాణాలు కోల్పోవడం గ్రామానికి, ప్రజలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆశయ సాధనకు యువత పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. వర్ధంతి సందర్భంగా గడ్డం లక్ష్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో, వి.ఎన్.ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌జీవో సౌజన్యంతో స్థానిక మేడిపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ గడ్డం శంకర్ రెడ్డి, గడ్డం దుర్గాప్రసాద్ రెడ్డి, పీసు రాజేందర్ రెడ్డి, అడ్వకేట్ గడ్డం ప్రశాంత్ రెడ్డితో పాటు పలువురు గ్రామ ప్రముఖులు, యువకులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





మల్లాపూర్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సన్మానం

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి నవంబర్ 1 (ప్రజా కలం) : మల్లాపూర్ మండల ప్రెస్ క్లబ్‌కు నూతనంగా ఎన్నికైన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కార్యవర్గ సభ్యులను మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.మల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సభావత్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రామ్ చందర్ రెడ్డి, కోశాధికారి అశోక్ రెడ్డి, జిల్లా ఈసీ సభ్యుడు రాజేష్, సంయుక్త కార్యదర్శి మాధుకర్, గౌరవ అధ్యక్షుడు ర్యాగల్ల వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు శేఖర్, శ్యాంలను మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బూరం సంజీవ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్, ప్రెస్ క్లబ్‌ల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తోటి జర్నలిస్టులకు ఆపద సమయంలో అండగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఈసీ సభ్యుడు షేక్ సాజిద్, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ సంయుక్త కార్యదర్శి పింజారి శివకుమార్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేశ్, కార్యవర్గ సభ్యుడు కుర్ర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన బాటలో ఊషన్నపల్లి బడి పిల్లలు

పెద్దపల్లి,నవంబర్ 01:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) :
పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పిల్లలు,ఉపాధ్యాయులు క్షేత్ర పర్యటనలో భాగంగా ఆదివారం రోజున మగ్గం నేత, మట్టి కుండల తయారి వంటి కుటీర పరిశ్రమల కేంద్రాలను సందర్శించారు.పాండవుల గుట్ట వద్ద ఉన్న 1 మెగా వాట్ సోలార్ విద్యుత్ ప్లాంట్,మునీశ్వర స్వామి ఆలయం,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,కేజీబీవీ,మార్కెట్ యార్డ్,పోలీస్ స్టేషన్,పెదరాత్ పల్లిలోని పోచమ్మ గుడి,సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఉన్న అతి సుందర ప్రదేశాలను సందర్శించారు. పిల్లలు మొదట కాల్వశ్రీరాంపూర్లోని మగ్గం నేత కేంద్రాన్ని సందర్శించారు.చేయి,మిషన్ల ద్వారా బట్టలు తయారయ్యే విధానాన్ని పిల్లలు తెలుసుకున్నారు.తర్వాత పోలీస్ స్టేషన్ వెళ్ళి,అందులోని వివిధ విభాగాలను పరిశీలించారు.ఏఎస్సై నీలిమ పోలీసుల విధులు,శాంతి భద్రతల పరిరక్షణ వంటి అనేక అంశాలను పిల్లలకు వివరించారు.అనంతరం మార్కెట్ యార్డ్ ను సందర్శించి,అక్కడ ఆరబోసిన వడ్లు, తాలు తొలగించే మిషన్లను పరిశీలించారు.అనంతరం 1 మెగావాట్ సౌర విద్యుత్ కేంద్రాన్ని సందర్శించి,విద్యుత్తు తయారయ్యే విధానాన్ని తెలుసుకున్నారు.అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు.పాండవుల గుట్ట పైన ఉన్న జగత్ మునీశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి,అక్కడ కాసేపు ధ్యానం చేశారు.ఆ తర్వాత పెద్ద రాత్ పల్లిలోని మట్టి కుండల తయారీ పరిశ్రమను పరిశీలించి,కుండలు తయారు చేసే విధానాన్ని తెలుసుకున్నారు.మధ్యాహ్న భోజనానంతరం వారు పోచమ్మ దేవాలయం,మానేరు నది ఒడ్డున ఉన్న సమ్మక్కసారలమ్మ గద్దెల వద్దకు చేరుకొని అక్కడి సుందర ప్రదేశాలను వీక్షిస్తూ ఆనందంతో గంతులు వేశారు.ఎన్నడూ మరిచిపోలేని అనుభూతులను మిగిల్చిందంటూ పిల్లలు ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు ఆనందోత్సాహాలతో ఇంటి బాట పట్టారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య,ఉపాధ్యాయినులు శ్రీ వాణి,స్రవంతి,సరిత, పిల్లలు వారి తల్లిదండ్రులు,పలువురు పాల్గొన్నారు.





ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుంది

విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది
చదువుతోపాటు క్రీడలకు సమ ప్రాధాన్యత ఇవ్వాలి
మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల ప్రతినిధి నవంబర్ 1 (ప్రజా కలం) :
జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్‌లో నిర్వహించిన గోజిరాయ్ రాష్ట్రస్థాయి కరాటే పోటీల బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ జీనత్ పర్వీన్ మున్నా, కౌన్సిలర్ ప్రదీప్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి కరాటే పోటీలను జగిత్యాలలో నిర్వహించడం పట్టణానికి గర్వకారణమన్నారు. కరాటే ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని, శారీరక, మానసిక వికాసానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.పాఠశాల స్థాయి నుంచే క్రీడలకు ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించి, విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించాలని ప్రభుత్వానికి సూచించారు. తన చిన్నతనంలో పాఠశాల సమయాల్లో ఆటల కోసం ప్రత్యేక పీరియడ్ ఉండేదని గుర్తుచేశారు. ప్రస్తుతం విద్యా వ్యవస్థలో ఆటలకు తగిన సమయం కేటాయించకపోవడంతో విద్యార్థులపై మానసిక ఒత్తిడి పెరుగుతోందన్నారు. పిల్లలకు కరాటే నేర్పించేందుకు తల్లిదండ్రులు చూపుతున్న ప్రోత్సాహం అభినందనీయమని పేర్కొన్నారు. మానసిక వికాసం ఉన్నప్పుడే విద్యాభ్యాసానికి సార్థకత చేకూరుతుందని జీవన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, కరాటే క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



అట్టహాసంగా ముగిసిన అస్మిత
ఖేలో ఇండియా బాలికల కోకో పోటీలు

ఉమ్మడి మెదక్ జిల్లా బాలిక క్రీడాకారుల ఉత్సాహభరిత ప్రదర్శన
క్రీడల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని పిలుపు

దుబ్బాక, నవంబర్ 01 (ప్రజాకలం) :
రాయపోల్ మండల కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అస్మిత ఖేలో ఇండియా బాలికల కోకో పోటీలు అట్టహాసంగా ముగిశాయి. ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని బాలిక క్రీడాకారులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు మర్మాముల నాగరాజు అధ్యక్షతన ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ కోకో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎన్. కృష్ణమూర్తి మాట్లాడుతూ క్రీడలు దేశ కీర్తిని ప్రపంచానికి చాటిచెబుతాయని, ఖేలో ఇండియా కార్యక్రమం ద్వారా యువతకు క్రీడారంగంలో మంచి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. బాలికలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని జాతీయ స్థాయిలో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత బాలికలను జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే అస్మిత ఖేలో ఇండియా లక్ష్యమని, క్రీడల ద్వారా గుర్తింపుతో పాటు ఉద్యోగ, విద్యా అవకాశాలు పొందవచ్చని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో యునైటెడ్ మెదక్ జిల్లా కోకో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్లు పి. రామేశ్వర్ రెడ్డి, ఆర్. రవికుమార్, టి. నర్సింగ రావు, ఎంఎస్‌పీ, సీనియర్ క్రీడాకారులు యు. స్వామి, బి. నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ హరికృష్ణ, పాఠశాల పీఈటీ నాయిని గోవర్ధన్ రెడ్డి, ఎన్ఐఎస్ కోచ్ మల్లేష్, మధు, బిందు సాగర్, యాదగిరి, అనిల్, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

Published from Telangana and Andhra Pradesh
ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily జాతీయ దినపత్రిక
PRGI NO.TELTEL/2010/33275
ఎడిటర్- కలకొండ రామకృష్ణ

వర్షపు ప్రతి చుక్కను ఒడిసిపట్టేలా..

ఎల్‌నినో ముప్పును ముందుగానే అంచనా వేసి.. నీటి భద్రతకు జగిత్యాల జిల్లా సమగ్ర కార్యాచరణ

- వర్షపాతం తగ్గే ఛాన్స్.. యంత్రాంగం అలర్ట్
- వరి సాగుకు బ్రేక్.. ఆల్టర్నేటివ్ పంటలకు జై
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక రివ్యూ
- రానున్న 7–8 నెలల తాగునీటి అవసరాలు, పంటల రక్షణే లక్ష్యం
- కలెక్టర్ సత్యప్రసాద్ క్షేత్రస్థాయి పర్యవేక్షణ
- వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయం, పనుల వేగవంతం
- ఉపాధి హామీతో జల సంరక్షణ, గ్రామాల్లో సాంస్కృతిక చైతన్యం



జగిత్యాల ప్రతినిధి, నవంబర్ 01 (ప్రజా కలం) : వాతావరణ మార్పులు.. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాలు.. భూగర్భ జలాలపై పెరుగుతున్న ఒత్తిడి.. సాగునీరు, తాగునీటి అవసరాలు.. వ్యవసాయ రంగానికి ఎదురయ్యే సవాళ్లు.. విద్యుత్ వినియోగం పెరిగే అవకాశాలు.. వీటన్నింటినీ ముందుగానే అంచనా వేసి భవిష్యత్తులో నీటి కొరత తలెత్తకుండా జగిత్యాల జిల్లా యంత్రాంగం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోంది. ప్రకృతి పరిస్థితులు ఎలా ఉన్నా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా, ప్రస్తుతం సాగులో ఉన్న పంటలను కాపాడుతూ, రానున్న యాసంగి సీజన్‌లో రైతులకు నష్టం వాటిల్లకుండా, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గకుండా ముందస్తు ప్రణాళికలను అమలు చేస్తోంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టగా, జగిత్యాల జిల్లాలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక సమీక్షలు నిర్వహిస్తూ అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ నీటి సంరక్షణ పనుల పురోగతిని పరిశీలించడంతో పాటు వివిధ శాఖలను సమన్వయం చేస్తూ కార్యాచరణను వేగవంతం చేస్తున్నారు. వర్షపు ప్రతి చుక్కను ఒడిసిపట్టడం, అందుబాటులో ఉన్న నీటి నిల్వలను సమర్థంగా వినియోగించడం, భూగర్భ జలాలను పెంపొందించడం, తాగునీటి భద్రతకు ముందస్తు ఏర్పాట్లు చేయడం, నీటి లభ్యతకు అనుగుణంగా పంటల సాగును ప్రోత్సహించడం, ఉపాధి హామీ ద్వారా గ్రామాల్లో శాశ్వత నీటి సంరక్షణ ఆస్తులను సృష్టించడం.. ఈ ప్రధాన లక్ష్యాలతో జిల్లా యంత్రాంగం ముందుకు సాగుతోంది.

వర్షపాతం లోటు 9 శాతం..

జిల్లాలో ప్రస్తుత వర్షపాతం పరిస్థితులను పరిశీలిస్తే ఇప్పటివరకు 815.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం 896.7 మిల్లీమీటర్లతో పోలిస్తే ఇది 9 శాతం తక్కువ. ఇప్పటివరకు 51 వర్షపు రోజులు నమోదయ్యాయి. మొత్తం మీద జిల్లాలో వర్షపాతం పరిస్థితి సాధారణ స్థాయిలోనే ఉన్నప్పటికీ భీమారం, గొల్లపల్లి, ఇబ్రహీంపట్నం మండలాల్లో వర్షపాతం లోటు నమోదైంది. మరోవైపు జిల్లాలోని మూడు మండలాలు జగిత్యాల రూరల్, జగిత్యాల, కోడిమ్యాల మండలాలు కరువు అంచనా ప్రమాణాల ప్రకారం మోస్తరు కరువు ప్రభావిత మండలాలుగా గుర్తించబడ్డాయి. ఆయా మండలాల్లో పంట దిగుబడులు వరుసగా 37 శాతం, 34 శాతం, 41 శాతం మేర తగ్గే అవకాశం ఉన్నట్లు అంచనా వేశారు. వర్షపాతం లోటు, మండలాల వారీగా పంటల పరిస్థితి, భూగర్భ జలాల లభ్యతను నిరంతరం పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.

తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం ద్వారా గ్రామగ్రామాన ప్రజా చైతన్యం..

ప్రభుత్వం చేపడుతున్న ముందస్తు చర్యలు ప్రజలకు చేరినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశాల మేరకు జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ద్వారా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎల్‌నినో ప్రభావం, నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపుపై ఆట, పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ అధికారి వి. శ్రీధర్ తెలంగాణ సాంస్కృతిక సారథి బృందంతో ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామాల్లో చేపట్టాల్సిన ప్రచార కార్యక్రమాలపై పలు సూచనలు అందించారు. కళాకారులు వివిధ ప్రదర్శనల ద్వారా ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో సందేశాలు అందిస్తున్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టడం, ఇంటింటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం, ఫామ్ పాండ్ల ఏర్పాటు, నీటి వనరుల పరిరక్షణ, ప్రత్యామ్నాయ పంటల సాగు, విద్యుత్ పొదుపు వంటి అంశాలను వివరిస్తున్నారు. ప్రజల దైనందిన జీవితానికి అనుసంధానమైన అంశాలను పాటల ద్వారా తెలియజేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడుతున్నాయి.

ఎస్సారెస్పీలో 36 టీఎంసీల నీటి నిల్వ..

జిల్లా నీటి భద్రతలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తోంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలు కాగా ప్రస్తుతం సుమారు 36 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. ఈ నీటి నిల్వలను దృష్టిలో ఉంచుకుని సాగునీటి విడుదల, తాగునీటి అవసరాలు, భవిష్యత్తు వినియోగంపై ప్రణాళికలు రూపొందిస్తున్నారు. కాకతీయ ప్రధాన కాలువ ద్వారా అక్టోబర్ 10 నుంచి సుమారు 5,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండగా, దీని ద్వారా 18 మండలాలకు సాగునీరు అందుతోంది. అదేవిధంగా ఫ్లడ్ ఫ్లో కాలువ ద్వారా అక్టోబర్ 14 నుంచి సుమారు 4,300 క్యూసెక్కుల నీటి విడుదల ప్రారంభమైంది. ఈ కాలువ ద్వారా ఎనిమిది మండలాలకు నీరు అందుతోంది. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు అవసరమైన నీటిని అందించడంతో పాటు భవిష్యత్తులో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని సాగునీటి వినియోగాన్ని క్రమబద్ధీకరించాల్సిన అవసరంపై అధికారులు దృష్టి సారిస్తున్నారు.

920 చెరువుల్లో 63 శాతం చెరువులు 75 శాతానికి పైగా నిండి...

జిల్లాలోని నీటి వనరుల పరిస్థితిని పరిశీలిస్తే మొత్తం 920 చెరువుల్లో 572 చెరువులు 75 శాతం లేదా అంతకంటే ఎక్కువ నీటి నిల్వను కలిగి ఉన్నాయి. ఇది మొత్తం చెరువుల్లో 63 శాతం.

మరో ఆరు చెరువుల్లో పూర్తి సామర్థ్యానికి మించి నీరు ఉండగా, 148 చెరువుల్లో 50 శాతం కంటే తక్కువ నీటి నిల్వలు ఉన్నాయి. అందుబాటులో ఉన్న నీటి నిల్వలను అవసరాలకు అనుగుణంగా వినియోగించడంతో పాటు తక్కువ నీటి నిల్వలు ఉన్న చెరువులపై ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతున్నారు.

ప్రస్తుతం పంటలు ఆశాజనకంగా.. యాసంగిపై ముందస్తు ప్రణాళిక...

జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 4,20,908 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. ఇందులో 3,02,900 ఎకరాల్లో వరి సాగవుతుండగా, మొత్తం సాగు విస్తీర్ణంలో వరి వాటా సుమారు 72 శాతంగా ఉంది. మిగిలిన విస్తీర్ణంలో 38,900 ఎకరాల్లో మొక్కజొన్న, 3,700 ఎకరాల్లో పప్పుధాన్యాలు, 5,400 ఎకరాల్లో ఆయిల్‌పామ్, 800 ఎకరాల్లో సోయాబీన్ సాగవుతున్నాయి. ఇతర పంటలు, పండ్ల తోటలు, అటవీ సంబంధిత సాగు కలిపి సుమారు 69,200 ఎకరాల్లో విస్తరించి ఉన్నాయి. ప్రస్తుతం ఖరీఫ్ పంటల పరిస్థితి సాధారణంగా ఆశాజనకంగా ఉంది. పంటల్లో తేమ ఒత్తిడి సమస్యలు పెద్దగా నివేదించబడలేదు. వరి పంట ప్రస్తుతం పొట్ట దశలో ఉండగా, మొక్కజొన్న కోతలు కొనసాగుతున్నాయి. పత్తి మొదటి విడత ఏరుకునే దశలో ఉంది. పప్పుధాన్యాల కోతలు పూర్తవుతున్న దశలో ఉండగా, కందిలో పూత దశ కొనసాగుతోంది. ప్రస్తుత పంటలను కాపాడటంతో పాటు రానున్న యాసంగి సీజన్‌లో నీటి వినియోగాన్ని తగ్గించే పంటలను ప్రోత్సహించడంపై వ్యవసాయ శాఖ దృష్టి సారిస్తోంది.

విద్యుత్ వినియోగం పెరుగుదల.. ముందస్తు ఏర్పాట్లతో విద్యుత్ సరఫరా..

ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరిగి నీటి అవసరాలు అధికమయ్యే పరిస్థితుల్లో వ్యవసాయ విద్యుత్ వినియోగం కూడా పెరిగే అవకాశం ఉంది. జిల్లాలో విద్యుత్ వినియోగ గణాంకాలు ఇదే విషయాన్ని సూచిస్తున్నాయి. 2025 సెప్టెంబర్‌తో పోలిస్తే 2026 సెప్టెంబర్‌లో విద్యుత్ వినియోగం 33.32 శాతం పెరిగి 119.96 మిలియన్ యూనిట్లకు చేరింది. అక్టోబర్ 1 నుంచి 15వ తేదీ వరకు 80.99 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదైంది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 61.89 శాతం అధికం. నవంబర్ 2026లో సుమారు 65 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం ఉంటుందని, గత ఏడాదితో పోలిస్తే 6.26 శాతం పెరుగుదల ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. జిల్లాలో వ్యవసాయ అవసరాల కోసం రోజుకు సుమారు 220 మెగావాట్ల విద్యుత్ అవసరమవుతోంది. ప్రస్తుతం ఉదయం 7.15 గంటల నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తున్నారు. జిల్లాలో మొత్తం 16,264 వ్యవసాయ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (డీటీఆర్‌లు), 1,41,492 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. విద్యుత్ సరఫరా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు 9 కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.

సోలార్ వినియోగంలోనూ ముందడుగు...

వ్యవసాయ రంగంలో సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా విద్యుత్ అవసరాలను కొంతమేర తగ్గించడంతో పాటు రైతులకు అదనపు ఆదాయం కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నారు. జిల్లాలో మొత్తం 1,068 సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఉండగా, వీటి ద్వారా 12.68 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం అందుబాటులో ఉంది. అదనంగా ఉత్పత్తి చేసిన 8.67 లక్షల యూనిట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు సరఫరా చేయగా, ఇందుకు సంబంధించి రూ.26.32 లక్షలు రైతుల ఖాతాల్లో జమయ్యాయి. సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించడం ద్వారా సంప్రదాయ విద్యుత్‌పై ఆధారపడటాన్ని తగ్గించడంతో పాటు దీర్ఘకాలికంగా విద్యుత్ భద్రతకు బాటలు వేయవచ్చని అధికారులు భావిస్తున్నారు.

ఉద్యాన పంటలకు ప్రోత్సాహం.. 2,419 ఎకరాలకు విస్తరణ లక్ష్యం..

నీటి లభ్యతకు అనుగుణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపేలా ఉద్యాన శాఖ ద్వారా ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ప్రస్తుతం జిల్లాలో 37,517 ఎకరాల్లో వివిధ రకాల పండ్ల తోటలు, 10,200 ఎకరాల్లో పసుపు, 1,800 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగులో ఉన్నాయి. 2026–27 రబీ సీజన్‌లో జిల్లాలోని 19 మండలాల్లో ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందులో కూరగాయల సాగును ప్రస్తుత 263 ఎకరాల నుంచి 563 ఎకరాలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పుచ్చకాయ, ఇతర మేలన్ పంటల సాగును 28 ఎకరాల నుంచి 300 ఎకరాలకు పెంచాలని ప్రతిపాదించారు. ఆయిల్‌పామ్ సాగును 152 ఎకరాల నుంచి 1,019 ఎకరాలకు విస్తరించడంతో పాటు మొత్తం 1,500 ఎకరాల లక్ష్యాన్ని సాధించాలని ప్రణాళిక రూపొందించారు. మొత్తంగా ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని ప్రస్తుత ప్రతిపాదిత 443 ఎకరాల నుంచి 2,419 ఎకరాలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నీటి లభ్యత, భూముల స్వభావం, మార్కెట్ అవకాశాలను పరిగణనలోకి తీసుకుని రైతులకు తగిన సూచనలు అందించడం ద్వారా వ్యవసాయంలో పంటల వైవిధ్యాన్ని పెంచడమే ఈ ప్రణాళిక ప్రధాన ఉద్దేశం.

భూగర్భ జలాలపై నిరంతర నిఘా...

ఎల్‌నినో పరిస్థితుల్లో భూగర్భ జలాల లభ్యత అత్యంత కీలకంగా మారనుంది. జిల్లాలో భూగర్భ జలాల స్థితిగతులను నిరంతరం పరిశీలిస్తూ భవిష్యత్తులో నీటి మట్టాలు ఎలా ఉండవచ్చనే అంచనాలను కూడా రూపొందిస్తున్నారు. 2026 సెప్టెంబర్‌లో జిల్లాలో సగటు భూగర్భ జల మట్టం 3.65 మీటర్లుగా నమోదైంది. ఆగస్టుతో పోలిస్తే 0.82 మీటర్ల మేర నీటి మట్టం తగ్గినప్పటికీ, 2025 సెప్టెంబర్‌తో పోలిస్తే 1.32 మీటర్ల మేర మెరుగైన స్థితిలో ఉంది. అక్టోబర్ 2026లో సగటు భూగర్భ జల మట్టం 4.35 మీటర్లకు, నవంబర్‌లో 5.10 మీటర్లకు చేరవచ్చని అంచనా వేస్తున్నారు. మండలాల వారీగా పరిశీలిస్తే కోడిమ్యాల మండలంలో అత్యధికంగా 10.23 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉన్నాయి. నవంబర్ నాటికి ఇది 10.78 మీటర్లకు చేరవచ్చని అంచనా. బీర్‌పూర్ మండలంలో అత్యల్పంగా 2.01 మీటర్ల లోతులో భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నాయి. జిల్లాలో మొత్తం 85,974 బోర్‌వెల్స్ ఉండగా, వీటిలో 62 శాతం బోర్లు పనిచేస్తున్నాయి. 34 శాతం బోర్లలో నీటి దిగుబడి తక్కువగా ఉండగా, మరో 4 శాతం బోర్లు ఎండిపోయినట్లు అంచనా వేశారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని బోర్‌వెల్ రీచార్జి, ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్లు, ఇతర నీటి సంరక్షణ నిర్మాణాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు.



రానున్న రెండు నెలలకు తాగునీటి సమస్య ఉండదనే అంచనా..

ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి వనరులు, సరఫరా వ్యవస్థలను పరిశీలించిన అధికారులు రానున్న రెండు నెలల వరకు జిల్లాలో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం లేదని అంచనా వేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 385 గ్రామ పంచాయతీల పరిధిలోని 501 ఆవాసాలకు బల్క్ వాటర్ సరఫరా ద్వారా 73.6 శాతం మేర నీటి అవసరాలను తీర్చుతున్నారు. పట్టణ ప్రాంతాల్లోని ఐదు పట్టణ స్థానిక సంస్థల పరిధిలో తాగునీటి అవసరాల్లో 91 శాతం మేర సరఫరా జరుగుతోంది. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు జిల్లాలో 3,287 చేతి పంపులు, 2,225 మోటార్లు, 528 బహిరంగ బావులు అందుబాటులో ఉన్నాయి. తాగునీటి సరఫరా వ్యవస్థలో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టేలా సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా యంత్రాంగం సూచిస్తోంది. రానున్న ఏడు నుంచి ఎనిమిది నెలల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి వనరులు, పంపింగ్ వ్యవస్థలు, ప్రత్యామ్నాయ సరఫరా మార్గాలను ముందుగానే సిద్ధం చేస్తున్నారు.

ఫామ్ పాండ్ల నిర్మాణంలో లక్ష్యానికి మించి..

జిల్లాలో వ్యవసాయ భూముల్లో వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు ఫామ్ పాండ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. రైతుల పొలాల్లో అనువైన ప్రదేశాలను గుర్తించి నీటి నిల్వ నిర్మాణాలు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో నిర్దేశించిన ఫామ్ పాండ్ల లక్ష్యాలకు అనుగుణంగా నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. మిగిలిన పనులను కూడా వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఫామ్ పాండ్లలో నిల్వ చేసిన నీటిని అవసరమైన సమయంలో వ్యవసాయ అవసరాలకు వినియోగించుకోవచ్చు. వర్షాకాలంలో పొలాల నుంచి బయటకు వెళ్లే నీటిని నిల్వ చేయడం ద్వారా నీటి లభ్యతను మెరుగుపరచడంతో పాటు రైతులకు కొంతమేర సాగునీటి భద్రత కల్పించవచ్చు.

బోర్‌వెల్ రీచార్జితో భూగర్భ జలాల పెంపు..

భూగర్భ జలాల మట్టం పెంపొందించేందుకు బోర్‌వెల్ రీచార్జి పనులు చేపడుతున్నారు. వర్షపు నీటిని సేకరించి తగిన ఫిల్టర్ వ్యవస్థ ద్వారా భూమిలోకి మళ్లించడం ఈ నిర్మాణాల ప్రధాన ఉద్దేశం. దీనివల్ల భూగర్భ జలాల పునరుద్ధరణకు అవకాశం ఉంటుంది. జిల్లాలో బోర్‌వెల్స్‌పై ఆధారపడే రైతులు, గ్రామీణ ప్రజలకు దీర్ఘకాలికంగా ప్రయోజనం కలిగించేలా సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపడుతున్నారు.

సోక్‌పిట్ల నిర్మాణం.. నీటి నిర్వహణకు దిశ..

గ్రామాల్లో ఇళ్ల నుంచి, సామూహిక ప్రదేశాల నుంచి బయటకు వెళ్లే నీటిని సద్వినియోగం చేసేందుకు మూడు రకాల సోక్‌పిట్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇంటి నుంచి వెలువడే వినియోగించిన నీటిని తగిన విధంగా వడపోసి భూమిలోకి ఇంకేలా ఏర్పాటు చేసే నిర్మాణాలు. ఒక్కో మ్యాజిక్ సోక్‌పిట్‌కు సుమారు రూ.6,500 వ్యయంతో నిర్మాణం చేపట్టేలా ప్రణాళిక రూపొందించారు. ఇంటింటా వీటిని ఏర్పాటు చేయడం ద్వారా మురుగునీటి నిల్వ సమస్యను తగ్గించడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు దోహదపడుతుంది. గ్రామాల్లో ప్రజలు సామూహికంగా వినియోగించే ప్రదేశాల నుంచి వెలువడే నీటిని నిర్వహించేందుకు వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో నిర్మాణానికి సుమారు రూ.12 వేల వ్యయాన్ని ప్రతిపాదించారు. గ్రామ అవసరాలను బట్టి అనువైన ప్రాంతాలను గుర్తించి నిర్మాణాలు చేపడుతున్నారు. గ్రామాల్లోని మురుగునీటి కాలువల చివరి భాగంలో నీరు నిలిచిపోయే ప్రాంతాలను గుర్తించి ఈ నిర్మాణాలు చేపడుతున్నారు. ఒక్కో నిర్మాణానికి సుమారు రూ.లక్ష వ్యయాన్ని ప్రతిపాదించారు. వీటి ద్వారా మురుగునీరు నిల్వ ఉండటం, దుర్వాసన, దోమల సమస్యలను తగ్గించే అవకాశం ఉంటుంది.

ఇంకుడు గుంతలు.. కాంటూరు కందకాలు.. స్టోన్ ట్రెంచెస్

ప్రతి ఇంటి వద్ద, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా ప్రజలను ప్రోత్సహిస్తున్నారు. భవనాల పైకప్పులపై పడే వర్షపు నీటిని పైపుల ద్వారా ఇంకుడు గుంతలకు మళ్లించడం ద్వారా భూగర్భ జలాల పెంపునకు అవకాశం ఉంటుంది. వాలుగా ఉన్న భూముల్లో వర్షపు నీరు వేగంగా ప్రవహించి సారవంతమైన మట్టిని కొట్టుకుపోకుండా కాంటూరు కందకాలు ఏర్పాటు చేస్తున్నారు. నేల వాలుకు అనుగుణంగా నిర్మించే ఈ కందకాలు నీటి ప్రవాహ వేగాన్ని తగ్గించి భూమిలోకి నీరు ఇంకేందుకు సహకరిస్తాయి. అదేవిధంగా స్థానికంగా లభించే రాళ్లతో స్టోన్ ట్రెంచెస్ నిర్మించడం ద్వారా వర్షపు నీటి ప్రవాహాన్ని నియంత్రించి నేలలో తేమను పెంచేందుకు చర్యలు చేపడుతున్నారు.

ఉపాధి హామీతో నిరంతర పనులు...

ఎల్‌నినో ప్రభావం వల్ల వ్యవసాయ రంగంలో పరిస్థితులు మారినా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి అవకాశాలు తగ్గకుండా ఉపాధి హామీ పథకాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. అక్టోబర్ 23న నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఉపాధి హామీ పనుల పురోగతిని పరిశీలిస్తూ ప్రతి గ్రామంలో రోజుకు సగటున 60 మంది కూలీలు పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్టోబర్ 30న నిర్వహించిన సమీక్షలో వచ్చే జూన్–జూలై వరకు గ్రామాల్లో ఉపాధి హామీ పనులు నిరంతరంగా కొనసాగించేలా ముందస్తు కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. ప్రతి జాబ్‌కార్డు కలిగిన కుటుంబానికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, నర్సరీలు, మొక్కల పెంపకం, నీటి సంరక్షణ నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ విధంగా ఉపాధి హామీ ద్వారా కూలీలకు ఆదాయం కల్పించడంతో పాటు గ్రామాల్లో భవిష్యత్తులో ఉపయోగపడే నీటి సంరక్షణ ఆస్తులను సృష్టించాలన్నది జిల్లా యంత్రాంగం లక్ష్యం.

రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై ముందస్తు సూచనలు..

జగిత్యాల జిల్లాలో వరి సాగు విస్తీర్ణం అధికంగా ఉన్న నేపథ్యంలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రానున్న యాసంగి సీజన్‌లో పంటల ఎంపికపై రైతులకు ముందస్తు అవగాహన కల్పిస్తున్నారు. ప్రస్తుత ఖరీఫ్‌లోనే వరి సాగు మొత్తం విస్తీర్ణంలో 72 శాతం ఉండటంతో భవిష్యత్తులో నీటి అవసరాలను సమర్థంగా నిర్వహించడం కీలకంగా మారింది. అధిక నీటి అవసరమయ్యే వరికి ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న, కందులు, ఇతర పప్పుధాన్యాలు, కూరగాయలు, ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాలని వ్యవసాయ, ఉద్యాన శాఖలకు సూచిస్తున్నారు. రైతుల భూముల స్వభావం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులు, మార్కెట్ అవసరాలను పరిగణనలోకి తీసుకుని వ్యవసాయ శాఖ అధికారులు తగిన సలహాలు అందించనున్నారు. ప్రతి మండలంలో రైతులతో సమావేశాలు నిర్వహించి ప్రత్యామ్నాయ పంటల ప్రయోజనాలు వివరించడంతో పాటు విత్తనాల ఎంపిక నుంచి పంట కోత వరకు శాస్త్రీయ సాగు విధానాలపై మార్గనిర్దేశం చేయనున్నారు.

చేప పిల్లల విడుదలలోనూ నీటి లభ్యతే ప్రామాణికం..

ఎల్‌నినో ప్రభావంతో చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు తగ్గే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని మత్స్యశాఖ కార్యక్రమాల్లోనూ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆయా చెరువులు, కుంటల్లో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు, భవిష్యత్తులో నీటి లభ్యతను అంచనా వేసిన తర్వాతే చేప పిల్లల విడుదల పరిమాణంపై నిర్ణయం తీసుకోవాలని సూచిస్తున్నారు. నీటి సామర్థ్యానికి మించి చేప పిల్లలను విడుదల చేయకుండా శాస్త్రీయంగా నిర్ణయాలు తీసుకోవడం ద్వారా చేపల మనుగడను కాపాడటంతో పాటు మత్స్యకారులకు ఆర్థిక నష్టం కలగకుండా చూడవచ్చు.

అన్ని శాఖల సమన్వయంతో కార్యాచరణ..

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఒక్క శాఖ చర్యలు సరిపోవు. వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, భూగర్భ జలాలు, మత్స్య, సమాచార మరియు పౌర సంబంధాల శాఖలు పరస్పర సమన్వయంతో ముందుకు సాగుతున్నాయి. నీటి నిల్వల అంచనా, సాగునీటి విడుదల, తాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ పంటలు, విద్యుత్ సరఫరా, భూగర్భ జలాల పెంపు, ఉపాధి హామీ పనులు, ప్రజా అవగాహన కార్యక్రమాలను సమగ్రంగా అమలు చేస్తున్నారు.

ప్రజల భాగస్వామ్యమే నీటి భద్రతకు పునాది..

ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చేపడుతున్న చర్యలకు ప్రజల భాగస్వామ్యం తోడైతేనే దీర్ఘకాలిక ఫలితాలు సాధ్యమవుతాయి. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవడం, రైతులు పొలాల్లో ఫామ్ పాండ్లు నిర్మించుకోవడం, చెరువులు, కుంటలు, కాలువలను పరిరక్షించడం, తాగునీటిని పొదుపుగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత. వ్యవసాయంలో నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవడం, అవసరమైన మేరకే విద్యుత్ వినియోగించడం, ఉపాధి హామీ పనుల్లో భాగస్వాములు కావడం ద్వారా గ్రామస్థాయిలో నీటి భద్రతకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలి.

భవిష్యత్తు తరాలకు నీటి లభ్యతే లక్ష్యం..

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు జగిత్యాల జిల్లాలో చేపడుతున్న చర్యలు కేవలం తాత్కాలిక నీటి కొరతను అధిగమించేందుకు మాత్రమే కాకుండా భవిష్యత్తు తరాలకు నీటి వనరులను అందుబాటులో ఉంచేందుకు ఉపయోగపడనున్నాయి. ఒకవైపు ఎస్సారెస్పీ, కాలువలు, చెరువుల్లోని నీటి నిల్వలను సమర్థంగా వినియోగించుకోవడం.. మరోవైపు భూగర్భ జలాలను పెంపొందించడం.. వ్యవసాయంలో నీటి వినియోగాన్ని తగ్గించడం.. ఉద్యాన పంటలను ప్రోత్సహించడం.. తాగునీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం.. ఉపాధి హామీ ద్వారా శాశ్వత నీటి సంరక్షణ ఆస్తులను సృష్టించడం.. ఇలా బహుముఖ వ్యూహంతో జిల్లా యంత్రాంగం ముందుకు సాగుతోంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ, కలెక్టర్ బి. సత్యప్రసాద్ క్షేత్రస్థాయి పర్యవేక్షణ, వివిధ శాఖల సమన్వయం కలిసి జగిత్యాల జిల్లాలో నీటి భద్రతకు బాటలు వేస్తున్నాయి. వర్షపు నీటి ప్రతి చుక్కను ఒడిసిపట్టాలి.. నీటిని పొదుపుగా వినియోగించాలి.. భూగర్భ జలాలను పెంపొందించాలి.. రైతాంగానికి అండగా నిలవాలి.. ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి.. గ్రామాల్లో ఉపాధి, నీటి సంరక్షణ ఆస్తులను సృష్టించాలి.. భవిష్యత్తు తరాలకు నీటి భద్రతను అందించాలి. ఇదే సంకల్పంతో ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేస్తూ, ప్రజల భాగస్వామ్యంతో జగిత్యాల జిల్లా యంత్రాంగం సమగ్ర ముందస్తు కార్యాచరణను అమలు చేస్తోంది.

ప్రజా కలం ప్రత్యేకం..



మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రత్యేక చొరవ..



ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా జగిత్యాల జిల్లాలో ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. అక్టోబర్ 22న సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో రానున్న 7 నుంచి 8 నెలల తాగునీటి భద్రత, వ్యవసాయ ప్రణాళిక, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణ పనులపై సమగ్రంగా సమీక్షించారు. మిషన్ భగీరథ ద్వారా వచ్చే జూన్ వరకు ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలోని నీటి వనరుల్లో నిల్వలు, భవిష్యత్తులో నీటి అవసరాలను అంచనా వేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా రానున్న 7 నుంచి 8 నెలల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని వృథా చేయకుండా అవసరాలకు అనుగుణంగా వినియోగించాలని, చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. రైతుల ప్రస్తుత పంటలను కాపాడటంతో పాటు యాసంగి సాగుకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, అధిక నీటి అవసరమయ్యే వరికి ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న, పత్తి, కందులు వంటి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. నీటి సంరక్షణ పనులను ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేసి గ్రామాల్లో దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించే ఆస్తులను సృష్టించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు.



క్షేత్రస్థాయిలో..

కలెక్టర్ సత్యప్రసాద్ కార్యాచరణ..

మంత్రి సూచనల మేరకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ నీటి సంరక్షణ పనుల అమలుపై ప్రత్యేక దృష్టి సారించారు. కలెక్టరేట్‌లో సమీక్షలు నిర్వహించడంతో పాటు గ్రామాల్లో పర్యటిస్తూ పనుల పురోగతిని పరిశీలిస్తున్నారు. వర్షపు నీరు వృథాగా బయటకు వెళ్లకుండా భూమిలోకి ఇంకేలా ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీచార్జి నిర్మాణాలు, మ్యాజిక్ సోక్‌పిట్లు, కమ్యూనిటీ సోక్‌పిట్లు, డ్రెయిన్ ఎండ్ సోక్‌పిట్లు, కాంటూరు కందకాలు, స్టోన్ ట్రెంచెస్ నిర్మాణాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి సంరక్షణను ప్రతి గ్రామంలో ప్రజా ఉద్యమంగా చేపట్టాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. వర్షపు నీటిలో ప్రతి చుక్కను భూమిలోకి ఇంకేలా నిర్మాణాలు చేపట్టాలని, రైతులు తమ వ్యవసాయ భూముల్లో ఫామ్ పాండ్లు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. అదేవిధంగా వరి పంటకు బదులుగా నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఉపాధి హామీ పథకాన్ని సమర్థంగా వినియోగించుకుని గ్రామాల్లో నీటి సంరక్షణకు ఉపయోగపడే శాశ్వత ఆస్తులను సృష్టించాలని, చేపట్టిన పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని అధికారులను ఆదేశిస్తున్నారు.

జీళ్ళచెరువు గ్రామంలో ముమ్మరంగా పట్టభద్రుల ఓటు నమోదు.

పాలేరు నవంబర్ 01(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండలం పరిధిలోని ఆదివారం జీళ్ళచెరువు గ్రామంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటు హక్కు నమోదు కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ప్రారంభించారు. రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి



శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు, కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జీళ్ళచెరువు గ్రామంలో పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ముమ్మరంగా నిర్వహించారు. ఇంటింటికి తిరిగి పట్టభద్రులను కలిసి ఓటు హక్కును ఆన్ లైన్ లో నమోదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టభద్రులందరు తప్పకుండా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ నెల 6వరకు మాత్రమే గడువు ఉందని, ఈ గడువు లోపు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓటు హక్కు నమోదు ఇంచార్జ్ పెండ్ర అంజయ్య గారు.. కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, దేవాలయం మాజీ చైర్మన్ అంబాల లింగయ్య, మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, నాయకులు అంబాల రామనాధం, గోపి లక్ష్మయ్య, గుమ్మడెల్లి నరేష్ తదితరులు.

గుండాల, నెల్లిపాక, చోడవరం గ్రామాల్లో పాయం దేవి విస్తృత ప్రచారం!

పాయం దేవికి బ్రహ్మరథం పడుతున్న ప్రజానీకం..

గ్రామాల్లో అడుగడుగునా ఘన స్వాగతం



ప్రజాకలం ప్రతినిధి । ఎటపాక, నవంబర్ 01:

పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, ఎటపాక మండలంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఈ నేపథ్యంలో ఎటపాక జెడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థి పాయం దేవి ఆదివారం గుండాల, నెల్లిపాక, చోడవరం గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను, మహిళలను, యువతను ఆత్మీయంగా పలకరిస్తూ తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. ప్రచారానికి వెళ్లిన పాయం దేవికి ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. పలువురు మహిళలు, యువకులు, గ్రామస్తులు ఆమెను కలిసి తమ సమస్యలను వివరించారు. ప్రచారంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ ఆమెకు మద్దతు తెలుపుతుండటంతో పాయం దేవి ప్రచారానికి మంచి స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా పాయం దేవి మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తానని తెలిపారు. ప్రజల ఆశీస్సులు, ఆదరణ తనకు మరింత ఉత్సాహాన్ని ఇస్తున్నాయని పేర్కొంటూ, రాబోయే ఎన్నికల్లో బీరువా గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పాయం దేవి ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పాయం దేవి అనుచరులు, మద్దతుదారులు, మహిళలు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు యువత ఉద్యమించాలి

- డివైఎఫ్ఐ 47వ ఆవిర్భావ దినోత్సవంలో ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి కిల్లె గోపాల్ పిలుపు

నాగర్ కర్నూల్ నవంబర్ 01 (ప్రజాకలం): దేశంలో యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం యువత ఐక్యంగా ఉద్యమించాలని డివైఎఫ్ఐ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి కిల్లె గోపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం డివైఎఫ్ఐ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంఘం జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అయన



మాట్లాడుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) 1980 నవంబర్ 1, 2, 3 తేదీల్లో వంజాబ్ రాష్ట్రంలో ఆవిర్భవించిందని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు దేశ యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ డివైఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు తమ ప్రాణాలను సైతం అర్పించారని గుర్తు చేశారు.దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగించేలా నియంతృత్వ పోకడలు పెరుగుతున్నాయని విమర్శించారు. ఎస్ఐఆర్ పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓటర్లను తొలగించారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా ప్రయోజనాల కోసం ఎన్నికల కమిషన్ పనిచేస్తోందని విమర్శించారు. రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా యువత చేపడుతున్న ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం. శ్రీనివాసులు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, ఉపాధ్యక్షులు అశోక్, డివైఎఫ్ఐ నాయకులు సురేష్, అంబేద్కర్, రాము, వెంకటేష్, మణి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో ఘనంగా భగవద్గీత మహా పరీక్ష

774 మంది విద్యార్థుల ఉత్సాహభరిత భాగస్వామ్యం.గీతా సందేశంతో విద్యార్థుల్లో నైతిక విలువల వికాసం.




ఖమ్మం నవంబర్ 01(ప్రజా కలం న్యూస్) విశ్వహిందూ పరిషత్, తిరుమల తిరుపతి దేవస్థానం సంయుక్తంగా అందించిన భగవద్గీత 40 శ్లోకాల మహా పరీక్షను ఆదివారం ఖమ్మం నగరంలోని వాసవి గార్డెన్స్‌లో విశ్వహిందూ పరిషత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ పరీక్షలో ఖమ్మం జిల్లాలోని వివిధ ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలలకు చెందిన 774 మంది విద్యార్థులు పాల్గొన్నారు . సహకార బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి ఆశీర్వచన ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమైంది . తొలిదశలో జిల్లాలోని పాఠశాలల్లో సుమారు 10 వేల మంది విద్యార్థులకు పరీక్ష నిర్వహించగా , వారిలో ప్రతిభ కనబరిచిన సీనియర్ , జూనియర్ విభాగాల నుంచి ఎంపికైన విద్యార్థులు తుది పరీక్షకు హాజరయ్యారు . మానసిక వికాసం , క్రమశిక్షణ , జ్ఞాపకశక్తి , వ్యక్తిత్వ వికాసం , నైతిక విలువలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ పరీక్ష నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు . త్రీసార్లు గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన డాక్టర్ గజల్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని , భగవద్గీత విద్యార్థులకు అపారమైన జ్ఞానాన్ని , సంస్కారవంతమైన జీవితాన్ని అందిస్తుందని పేర్కొన్నారు . అనంతరం తన గజల్ గానంతో విద్యార్థులను అలరించారు . ప్రముఖ ప్రకృతి వైద్యులు డాక్టర్ రామచంద్రరావు మాట్లాడుతూ భగవద్గీత సందేశం కుటుంబ వ్యవస్థలో ప్రేమానురాగాలు , సన్నిహిత సంబంధాలను పెంపొందించేందుకు దోహదపడుతుందని వివరించారు . విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రచార ప్రముఖ్ వెంకట రాణా ప్రతాప్ మాట్లాడుతూ విద్యార్థులు జీవిత లక్ష్యాలను సాధించేందుకు భగవద్గీత జ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందని , తల్లిదండ్రులు , ఉపాధ్యాయులను గౌరవించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బోనాల రామకృష్ణ , ఇన్‌చార్జి పెరిక బాలాజీ , కార్యదర్శి రమాదేవి , సంస్కార్ ప్రముఖ్ వసంకిషన్‌రావు , కోశాధికారి పసుమర్తి రవి , మానుకోట రచయితల వేదిక అధ్యక్షుడు గుర్రపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు . కార్యక్రమానికి ఉచితంగా వాసవి గార్డెన్స్ అందించిన నిర్వాహకులకు , సేవలందించిన సత్యసాయి సేవా సమితి సభ్యులకు , పాఠశాలల యాజమాన్యాలకు , ఉపాధ్యాయులకు , విద్యార్థుల తల్లిదండ్రులకు విశ్వహిందూ పరిషత్ జిల్లా కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది .

దారా శ్రీనివాసరావుకు ఇండియన్ గ్లోరీ అవార్డు ప్రధానం

- సినీహీరో సుమన్ చేతుల మీదగా సత్కారం..

హర్షం వ్యక్తం చేసిన తల్లాడ లయన్స్ క్లబ్ ప్రతినిధులు..



తల్లాడ నవంబర్ 1(ప్రజా కలం న్యూస్): సమాజంలో పేదలకు లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన స్థానిక లయన్స్ ప్రతినిధి దారా శ్రీనివాసరావును ఇండియన్ గ్లోరీ అవార్డుకు ఎంపిక చేశారు. కళా రత్న మూవీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎంపికలో భాగంగా శనివారం రాత్రి హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రసాద్ ల్యాబ్ లో ఆయన ఈ అవార్డును అందుకున్నారు.

సినీ హీరో సుమన్ చేతుల మీదుగా అవార్డును అందుకొని ఆయన శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందించారు. 2025బి 26 సంవత్సరాలకు కార్యక్రమాలు చేపట్టినందుకుగాను ఈ అవార్డును ఎంపికయ్యారు. ఈ సంవత్సరంతో పాటు గత పదేళ్లుగా పేద విద్యార్థులకు, అభాగ్యులకు, నిరుపేద వృద్ధులకు చేయూతన అందించి లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆయన ఎంపికయ్యారు. ఈ అవార్డు రావడం పట్ల తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కర్నాటి లక్ష్మారెడ్డి, సెక్రటరీ గులివిందుల సుధా నాయుడు, ట్రెజరర్ చల్లా రామాంజనేయ, తల్లాడ లయన్స్ క్లబ్ సభ్యులు, పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య..



తల్లాడ నవంబర్ 1 ప్రజాకలం న్యూస్

తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామంలో వేమిరెడ్డి వీరప్రసాద్ రెడ్డి, లలిత కుమారి దంపతుల స్వగృహంలో ఆదివారం సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై వ్రతంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులను ఆయన ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో ఉండాలని స్వామివారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, మాజీ జడ్పిటిసి దిరిశాల ప్రమీల, దిరిశాల దాసురావు, నాయకులు పొట్టేటి జనార్దన్ రెడ్డి, వేమిరెడ్డి వీరప్రసాద్ రెడ్డి, లలితకుమారి కుటుంబసభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

సాగులో సవాళ్లను జయించి..

ఆయిల్ పామ్‌తో లాభాల బాటలో దేవరకద్ర రైతు

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి నవంబర్ 01:

తీవ్రమైన ఎల్-నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు ఒక్కోసారి రైతన్నలకు తీవ్ర నిరాశను మిగులుస్తుంటాయి. అయితే ప్రకృతిని నమ్ముకుని నిరుత్సాహపడకుండా, సరైన శాస్త్రీయ పద్ధతులు, అధునాతన నీటి యాజమాన్య ప్రణాళికలు అవలంబిస్తే ఏ కష్టకాలంలోనైనా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చవచ్చని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం జీనుగురాల గ్రామానికి చెందిన ఆదర్శ రైతు గొల్ల శ్రీనివాసులు చేతల్లో నిరూపించారు. సెప్టెంబర్ 2022లో 4 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టిన శ్రీనివాసులు, తొలి నుంచీ తోటను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నారు. అయితే 2026 జూన్ నుండి జిల్లాలో వర్షాలు లేక తీవ్రమైన ఎల్-నినో పరిస్థితులు, వడగాల్పులు ఏర్పడడంతో తోటల సాగు పెద్ద సవాలుగా మారింది. ఈ క్లిష్ట సమయంలో ఆయన ఆందోళన చెందకుండా తక్షణ నీటి యాజమాన్య ప్రణాళికను అమలులోకి తెచ్చారు. తన పొలంలో ప్రత్యేకంగా ఒక ఫారంపాండ్ (వ్యవసాయ గుంట) తవ్వించి, దానికి రెండు బోర్వెల్స్‌ను అనుసంధానించారు. భూగర్భ జలాలను ఆ ఫారంపాండ్‌లో నిల్వ చేసుకుని, డ్రిప్ ఇరిగేషన్ (బిందు సేద్యం) ద్వారా క్రమం తప్పకుండా ప్రతి మొక్కకూ నీటిని అందించారు. అంతేకాకుండా, బిందు సేద్యం ద్వారానూ ఫర్టిగేషన్ (ఎరువుల యాజమాన్యం) పద్ధతిని పాటించడం వల్ల ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ మొక్కలకు ఎలాంటి తేమ లోపం రాలేదని, తోట పచ్చదనంతో



కళకళలాడిందని ఆయన తెలిపారు.

?ఈ పట్టుదల, సమర్థవంతమైన నిర్వహణ ఫలితంగా గత ఏడాది కాలం (జులై 2025) నుండి ఈ తోట ద్వారా క్రమంగా ఆయిల్ పామ్ గెలల దిగుబడి రావడం ప్రారంభమైంది. ఈ నాలుగు ఎకరాల సాగు కోసం మొత్తం రూ. 2.5 లక్షల పెట్టుబడి పెట్టగా, ఏకంగా 24 మెట్రిక్ టన్నుల తాజా ఆయిల్ పామ్ గెలల (ఎఫ్ఎఫ్‌బీ) దిగుబడి సాధించారు. టన్నుకు సగటున రూ. 18,000 మార్కెట్ ధర లభించడంతో రూ. 5.25 లక్షల స్థూల రాబడి వచ్చిందని, అన్ని ఖర్చులు పోను నికరంగా రూ. 2.75 లక్షల లాభం ఆర్జించినట్లు శ్రీనివాసులు ఆనందం వ్యక్తం చేశారు. కష్టకాలంలోనూ లభించిన వనరులను సద్వినియోగం చేసుకుని, ఆధునిక పద్ధతులతో ఆయిల్ పామ్ సాగులో మంచి లాభాలు గడిస్తున్న గొల్ల శ్రీనివాసులు నేడు తోటి రైతులందరికీ నిజమైన ఆదర్శప్రాయంగా నిలిచారు.



సీతాపురంలో కూటమి అభ్యర్థి పూసం రాఘవయ్యకు మద్దతుగా ఇంటింటా ప్రచారం!

సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి

ప్రజాకలం ప్రతినిధి । ఎటపాక, నవంబర్ 01:

పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, ఎటపాక మండలంలోని సీతాపురం గ్రామంలో టీపీ వీడు ఎంపీటీసీ కూటమి అభ్యర్థి పూసం రాఘవయ్యకు మద్దతుగా ఆదివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు కూటమి నాయకులు, కార్యకర్తలు సీతాపురం గ్రామంలో పర్యటిస్తూ ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కూటమి అభ్యర్థి పూసం రాఘవయ్యను పరిచయం చేస్తూ, ఎన్నికల్లో ఆయనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రచారంలో భాగంగా నాయకులు మాట్లాడుతూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి పూసం రాఘవయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని ప్రజలతో మమేకమవుతూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో బచినేని మల్లేశ్వరరావు, అప్పా రాంబాబు, పూరేటి వెంకటేశ్వర్లు, దుద్దుకూరు సతీష్, నాలాజల వెంకన్న, పూసం నాగేశ్వరరావు, సరేల వెంకటేశ్వరరావు, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఓటు చోరీని అరికట్టండి..

ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

=రామ్‌లీలా మైదాన్‌లో ఓటు చోరీకి వ్యతిరేకంగా మహా నిరసన సభ విజయవంతం

= ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి నవంబర్ 01:

ఏఐసీసీ అగ్రనేత లిశ్రీ రాహుల్ గాంధీ లి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓట్ల చోరీని అరికట్టి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలనే డిమాండ్‌తో న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో నిర్వహించిన మహా నిరసన సభకు 'ఛలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గౌరవ ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే లిశ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి లి నాయకత్వంలో మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఢిల్లీకి తరలివెళ్లి నిరసన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లిశ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి లి మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల వ్యవస్థను అడ్డుపెట్టుకుని ఓట్ల చోరీకి పాల్పడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలిగిస్తోందని విమర్శించారు. ఓటు అనేది ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఉన్న అమూల్యమైన హక్కు అని, ఆ హక్కును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఐక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటు హక్కును కాపాడుతూ, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జనాబ్ ఒబేదుల్లా కోత్వాల్,టి పిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నాయకులు సిరాజ్ ఖాద్రీ, అజ్మత్ అలి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అవేజ్, రామచంద్రయ్య, రాములు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, గంగిరెడ్డి , మహమ్మద్ ఫక్రుద్దీన్ ఖురేషీ, మహమ్మద్ ఫయాజ్, మోయాజ్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీకి త్వరలో నోటిఫికేషన్

ఖాళీల వివరాలు, రోస్టర్ పాయింట్లపై అధికారుల సమీక్ష.. భర్తీ ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం

నాగర్ కర్నూల్ నవంబర్ 01 (ప్రజా కలం): జిల్లాలో వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీకి అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఈ పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేసే దిశగా చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా శనివారం నాగర్ కర్నూల్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీకి సంబంధించి శాఖల వారీగా ఖాళీలు, రోస్టర్ పాయింట్ల వివరాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు. తదుపరి సమావేశానికి అన్ని శాఖల అధికారులు తమ పరిధిలోని ఖాళీ పోస్టుల పూర్తి వివరాలతో హాజరుకావాలని ఆదేశించారు. ఉద్యోగ నియామకాల ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన సమాచారాన్ని సిద్ధం చేయాలని సూచించారు.బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు సమావేశంలో వెల్లడించడంతో వికలాంగ నిరుద్యోగుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఎన్నో రోజులుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు నోటిఫికేషన్ విడుదల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. అధికారులు నియామక ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన వికలాంగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని నిరుద్యోగులు కోరుతున్నారు. సమావేశంలో వికలాంగుల ఉద్యోగ సంఘాల నాయకులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





అఖిల భారత పోస్టల్ ఎంప్లాయ్ వరంగల్ డివిజనల్ సెక్రటరీగా బాల్నే రాజు ఎన్నిక.

(వరంగల్ పర్వతగిరి) నవంబర్ 01, ప్రజాకలం ప్రతినిధి:

అఖిల భారత పోస్టల్ ఎంప్లాయ్ వరంగల్ డివిజనల్ సెక్రటరీగా వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన పోస్ట్ మాస్టర్ బాల్నే రాజు ఎన్నికయ్యారు. వరంగల్ రీజినల్ స్థాయిలో నిర్వహించిన సమావేశంలో గ్రామీణ తపాలా ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మహమూద్ ఖాదర్, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ ఆధ్వర్యంలో బాల్నే రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.? ఈ సందర్భంగా నూతన డివిజనల్ సెక్రటరీ బాల్నే రాజు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన సంఘ నాయకులకు, సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల హక్కుల పరిరక్షణతో పాటు, పోస్టల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికై నిరంతరం పోరాడతానని ఆయన హామీ ఇచ్చారు.? ఈ కార్యక్రమంలో గ్రూప్ సెక్రటరీ సీతారాం, నాయకులు అనిల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. డివిజనల్ సెక్రటరీగా ఎన్నికైన బాల్నే రాజుకు పలువురు పోస్టల్ ఉద్యోగులు, స్థానికులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

ఓటు హక్కుల పరిరక్షణ కోసం ఢిల్లీ గడ్డపై కాంగ్రెస్ సమరశంఖం

ఎన్నికల సంఘం వైఖరికి నిరసనగా భారీ ధర్నా.. ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా ఉద్యమం

ఢిల్లీ ధర్నాలో ఎమ్మెల్యే నాగరాజు తో పాటు పాల్గొన్న ఐనవోలు, వర్ధన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు

ఐనవోలు , నవంబర్ 1:-
(ప్రజా కలం ప్రతినిధి)

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ఆ హక్కును పరిరక్షించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరుకు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తున్న అక్రమాలకు నిరసనగా ఆదివారం ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో నిర్వహించిన ‘ఓటును కాపాడండి.. దేశాన్ని కాపాడండి’ నినాదంతో సాగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల సంఘం తీరుపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ప్రతిపక్ష



కూటమి నాయకులు డిమాండ్ చేశారు.

ఓటర్ల జాబితాలో మార్పులపై అభ్యంతరాలు

దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ. ప్రక్రియలో పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగించబడుతున్నాయని, అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని కాంగ్రెస్ తో పాటు వ్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు, చేర్పులు, సవరణల విషయంలో పూర్తి పారదర్శకత పాటించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు, తొలగించిన అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి నమోదు చేయాలని కోరుతోందిఎన్నికలు అనేవి కేవలం ప్రభుత్వాలను ఎన్నుకునే ప్రక్రియ మాత్రమే కాదు.. దేశ భవిష్యత్తును నిర్ణయించే ప్రజాస్వామ్య సాధనం. అలాంటి ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండటం అత్యంత అవసరం. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు. ఢిల్లీ వేదికగా జరిగిన ఈ ధర్నా ఎన్నికల సంఘం విధానాలపై ప్రతిపక్షాలు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను మరోసారి జాతీయ స్థాయికి తీసుకెళ్లింది. ఓటు హక్కు పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజాస్వామ్య సంస్థల విశ్వసనీయత వంటి అంశాలపై దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది

ధర్నాలో పాల్గొన్న అయినవోలు వర్ధన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ధర్నాలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ ఆధ్వర్యంలో ఐనవోలు, వర్ధన్నపేట మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు అయినవోలు మండల పార్టీ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్ వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు పోశాల వెంకన్న వర్ధన్నపేట సొసైటీ చైర్మన్ అబిడి రాజిరెడ్డి వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ఇతర కాంగ్రెస్ నాయకులు ఈ ధర్నాలో పాల్గొనడం ద్వారా జాతీయ స్థాయిలో పార్టీ చేపట్టిన ఉద్యమానికి తమ సంఘీభావాన్ని తెలిపారు.

చిన్నపెల్లి అజయ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి.

(వరంగల్/ పర్వతగిరి) నవంబర్ 01, ప్రజాకలం ప్రతినిధి:

పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా వారియర్ చిన్నపెల్లి అజయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేట



నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం కోసం నిరంతరం సోషల్ మీడియాలో చురుకుగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న అజయ్ ని ప్రత్యేకంగా అభినందించారు. ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, రాజకీయంగా మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలలో నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ సయ్యద్ మసూద్, మాజీ సొసైటీ చైర్మన్ ఎం.మనోజ్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శక్తి ఇంచార్జ్ నరసింహ గౌడ్‌కు బీజేపీ నేతల పరామర్శ

ఐనవోలు, నవంబర్ 1: (ప్రజాకలం ప్రతినిధి)

హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రానికి చెందిన శక్తి ఇంచార్జ్ గుండబోయిన నరసింహ గౌడ్‌ను బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఐనవోలు మండల అధ్యక్షుడు మాదాసు ప్రణయ్, భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) మండల అధ్యక్షుడు రాకేష్ తదితరులు పాల్గొన్నారు. నర్సింహా గౌడ్‌కు నాయకులు ధైర్యం చెప్పి, అండగా ఉంటామని భరోసా కల్పించారు.

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం 59వ డివిజన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ముమ్మరం.

పాలేరు నవంబర్ 01(ప్రజా కలం న్యూస్)

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో దానవాయిగూడెం 59వ డివిజన్‌లో ఓటరు నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి పిలుపు మేరకు, రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ మార్గదర్శకత్వంలో డివిజన్ నాయకులు దామాల రవి, నల్లూరి మధుబాబు ఆధ్వర్యంలో పట్టభద్రులను కలిసి నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఇప్పటివరకు ఓటరుగా నమోదు కాని అర్హులైన పట్టభద్రుల కోసం రోడ్ నంబర్ 3లోని దామాల రవి నివాసం వద్ద ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేశారు. అర్హులు అవసరమైన పత్రాలతో క్యాంపును సందర్శించి ఓటరుగా నమోదు చేసుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.





శ్రీ పరశురామ స్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

భక్తి భావంతో ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన వై. శ్రీనివాస్ రెడ్డి

గద్వాల ప్రతినిధి నవంబర్ 1 (ప్రజా కలం)

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో శ్రీ పరశురామ స్వామి దేవాలయ నిర్మాణానికి ఆదివారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వై. శ్రీనివాస్ రెడ్డి గ్రామ పెద్దల సమక్షంలో కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేసి ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వై. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో దేవాలయ నిర్మాణం చేపట్టడం ఎంతో సంతోషకరమైన విషయమని, దేవాలయాలు ఆధ్యాత్మికతకు, భక్తి భావానికి ప్రతీకలని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరి సహకారంతో ఆలయ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు వచ్చి దేవాలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చేపల కండ్ల కర్రెన్న, గ్రామ పెద్దలు డి. సత్యారెడ్డి, రాగిమాన్ తిమ్మారెడ్డి, సోమేశ్వర్ రెడ్డి, కొంకల గోకరన్న, మెకాని గోవిందు, మాజీ సర్పంచ్ తిమ్మప్ప, బి. గోవిందు, సుభాన్, పోస్ట్ వెంకటేష్, పాలకేంద్రం గోపాలకృష్ణ, నర్సం గౌడు, కురువ రాముడు, కుక్కల లక్ష్మన్న, తెలుగు గోవిందు, సీతారాం గౌడ్, వడ్డే గోపాల్, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చా మండల అధ్యక్షునిగా రాకేష్ శ్రీ

-నూతన మండల అధ్యక్షుడిని శాలువాతో ఘనంగా సత్కరించిన బీజేపీ నాయకులు.

(వరంగల్ /వర్ధన్నపేట) నవంబర్ 01 ప్రజాకలం ప్రతినిధి:

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మల్లెపాక రాకేష్ నూతనంగా బీజేపీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు



తెలిపారు. బీజేపీ మండల అధ్యక్షుడు అడుప రాజు, జిల్లా కార్యదర్శి రాయపురం కుమారస్వామి, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు నాంపెల్లి యాకయ్యలు రాకేష్‌కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఇద్దరు యువకులను పార్టీలోకి ఆహ్వానించగా, వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని, ఎస్సీ మోర్చా ద్వారా ప్రజల్లోకి పార్టీ విధానాలను మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జి సట్ల అనిల్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పెండోట పవన్, మూల రాము, వేల్పుల కార్తీక్, దుర్గయ్య, దూడయ్య, కృష్ణమూర్తి, రాకేష్, భిక్షపతి, తుల్లా శ్రావణ్, నాంపెల్లి శ్రీను, పొన్నాల రవి, మచ్చ రాజు, బొమ్మెర సాయి, తాటికాయల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గద్వాల విద్యార్థులకు నర్సింగ్ విద్యతో బంగారు భవిష్యత్తు!

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,





గద్వాల ప్రతినిధి, నవంబర్ 1 (ప్రజా కలం):

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనం, విద్యార్థుల వసతి గృహాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఆయన సతీమణి బండ్ల జ్యోతి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు కళాశాలలోని తరగతి గదులు, ప్రయోగశాలలు, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. అత్యాధునిక సదుపాయాలతో కళాశాలను నిర్మించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ..

గద్వాల ప్రాంత విద్యార్థులకు నర్సింగ్ విద్యను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ కళాశాలను నిర్మించినట్లు తెలిపారు. నాణ్యమైన విద్యాబోధనతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. ఈ కళాశాల అందుబాటులోకి రావడంతో గద్వాల జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. వైద్య రంగంలో నర్సింగ్ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులు మదర్ థెరిస్సా స్ఫూర్తితో సేవాభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్టాఫ్ నర్సుల నియామకాల సందర్భంగా ఈ కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. గతంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నర్సింగ్ కళాశాల విద్యార్థుల జ్ఞాపకార్థం వారి పేర్లతో ఒక ప్రయోగశాలను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలిపేలా ఈ నిర్ణయం తీసుకోవాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవలందించాలని ఆకాంక్షించారు.

గద్వాలను మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

భవిష్యత్తులో గద్వాల ప్రాంతాన్ని మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల, మెడికల్ కళాశాల వంటి వైద్య సదుపాయాలను ఒకే ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు స్థానికంగానే అందుబాటులోకి తీసుకురావడంతో పాటు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు విద్యార్థులతో ముచ్చటిస్తూ కళాశాలలోని సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి మంచి నర్సింగ్ నిపుణులుగా పేరు తెచ్చుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి, నరసింహులు యాదవ్, జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి, బండ్ల రాజశేఖర్ రెడ్డి, సత్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్ రాజా రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన పట్టభద్రులందరూ నిర్ణీత గడువులోగా ఓటరుగా నమోదు చేసుకోవాలి

-బిఆర్ఎస్ నాయకురాలు గంగిశెట్టి లిఖిత గౌడ్

నల్లకుంట, నవంబర్ 1 (ప్రజా కలం న్యూస్): పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదుకు ఈనెల 6వ తేదీ చివరి గడువు అని నల్లకుంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు గంగిశెట్టి లిఖిత అమర్ నాథ్ గౌడ్ తెలిపారు. ఆదివారం నల్లకుంట డివిజన్ లోని రత్నానగర్, సత్య నగర్ తదితర ప్రాంతాల్లోని పట్టభద్రులను ఆమె కలిసి వారు పూర్తి వివరాలతో అందించిన ఎమ్మెల్సీ ఓటర్ నమోదు దరఖాస్తులను స్వీకరించారు. అలాగే పట్టభద్రులకు దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల పరిధిలోని అర్హులైన పట్టభద్రులందరూ నిర్ణీత గడువులోగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గతంలో పట్టభద్రులు ఓటరుగా నమోదైన వారు సైతం ఈసారి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ఎవరూ ఈ అవకాశాన్ని కోల్పోవద్దని విజ్ఞప్తి చేశారు. నల్లకుంట డివిజన్ లోని పట్టభద్రులందరూ ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని తమ అమూల్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆమె కోరారు. పట్టభద్రుల ఓటు కేవలం ఒక ఎన్నికకే పరిమితం కాదని విద్యావంతుల అభిప్రాయాలకు యువత భవిష్యత్తుకు నిరుద్యోగుల ఆశలకు సమాజ అభివృద్ధికి ప్రతిబింబమని ఆమె పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటుకు ఎంతో విలువ ఉందని అర్హులైన పట్టభద్రులందరూ ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకుని ఎన్నికల సమయంలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యావంతులైన పట్టభద్రులు చైతన్యవంతమైన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయవచ్చని లిఖిత గౌడ్ అన్నారు. విద్య ఉపాధి యువతకు అవకాశాలు ప్రజా సమస్యల పరిష్కారం ప్రాంత అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చే ప్రజాస్వామ్య ప్రక్రియలో పట్టభద్రులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. మీ ఓటు మీ హక్కు మాత్రమే కాదు.. మీ భవిష్యత్తును నిర్ణయించే శక్తి కూడా అని,ప్రతి పట్టభద్రుడు ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బి. రాము యాదవ్, అడ్వకేట్ మహేందర్, చిట్కూరి రఘు, కే రఘు, రాజేశ్వరరావు, లక్ష్మీ, ఉపేంద్ర, చిట్కూరి శ్రీలక్ష్మి, రాధా, రజియా తదితరులు పాల్గొన్నారు.

తూముకుంట గ్రామంలో గ్రామపంచాయతీ అనుమతులు లేకుండానే

పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న అక్రమ ఫామ్ ల్యాండ్ వెంచర్ లు

ఫామ్ లాండ్ వెంచర్ యజమానులతో రెవిన్యూ, పంచాయతీ అధికారుల దోస్తీ?

నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్న మండల తాహసిల్దార్

గ్రామంలో అక్రమ ఫామ్ ల్యాండ్ లు,అనుమతి లేని కంపెనీలు,ఫంక్షన్ హాల్ పై ఎలాంటి చర్యలు తీసుకొని పంచాయతీ అధికారులు

గ్రామపంచాయతీ సర్పంచ్, పాలకవర్గ మౌనం పై పలు అనుమానాలు?



బొమ్మలరామారం,
నవంబర్ 01 (ప్రజా కలం)

యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మండలం, తూముకుంట గ్రామంలో అక్రమ ఫామ్ ల్యాండ్ వెంచర్లు ఏర్పాటు చేసి సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారు వెంచర్ యజమానులు. అందమైన బ్రోచర్లతో సామాన్య ప్రజలకు వలవేస్తున్నారు సోషల్ మీడియా వేదికగా బ్రోచర్లను, ఫామ్ ల్యాండ్ వెంచర్లను సర్కులేట్ చేస్తూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు డిటిసిపి, హెచ్ఎండిఏ,రేరా, గ్రామపంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఒక గుంట,రెండు గుంటలు, మూడు గుంటల భూములను గజాల చొప్పున ప్లాట్లుగా మారుస్తూ ఫామ్ ల్యాండ్ లో పండ్ల మొక్కలు,ఇతర మొక్కల పెంపకం పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు అక్రమ వెంచర్ యజమానులు తద్వారా కోట్ల రూపాయలను కొల్లగొడుతూ రియల్ ఎస్టేట్ దందాను కొనసాగిస్తున్నారు గతంలో రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కమిషనర్ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం 2018, మున్సిపల్ ఆక్ట్ 2019 నూతన చట్టం ప్రకారం ఫామ్ ల్యాండ్ వెంచర్లకు కనీసం 20 గుంటలకు తక్కువగా ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయవద్దని మెమో నంబర్ 2461/పి ఎల్ ఎ 111/2020 ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం మండల తాహసిల్దార్ లు,సబ్ రిజిస్టర్ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు అయినా కూడా ఆ ఉత్తర్వులను పరిగణలోకి తీసుకోకుండా మండల తహసిల్దార్ అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఇంత జరుగుతున్న రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు తూముకుంట గ్రామంలో ఉన్న అక్రమ ఫామ్ ల్యాండ్ వెంచర్ లు,అనుమతి లేని కంపెనీలు, ఫంక్షన్ హాల్ ల వైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది అని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు కంపెనీలు, ఫంక్షన్ హాల్,వెంచర్ల ద్వారా గ్రామపంచాయతీకి రావలసిన లక్షల రూపాయలను పక్కదారి పట్టించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అనుమతి లేని ఫామ్ ల్యాండ్ వెంచర్లు,ఫంక్షన్ హాల్,అనుమతి లేని కంపెనీలపై విచారణ జరపాలని, అక్రమాలకు పాల్పడుతున్న రెవెన్యూ, పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు



ఆర్మూర్‌లో కేటీఆర్‌కు అపూర్వ స్వాగతం

- భారీ బైక్ ర్యాలీతో కదిలిన బీఆర్ఎస్ శ్రేణులు

- మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన సత్కారం

- గులాబీమయంగా మారిన ఆర్మూర్ పట్టణం

నిజామాబాద్,
(ప్రజా కలం ప్రతినిధి) నవంబర్ 01:

ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించ తలపెట్టిన 'రైతు గర్జన' బహిరంగ సభకు వెళ్లే మార్గమధ్యంలో ఆర్మూర్ పట్టణానికి చేరుకున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్)కు పార్టీ శ్రేణులు బ్రహ్మరథం పట్టాయి. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ నలుమూలల నుండి తరలివచ్చిన వేలాది మంది నాయకులు, కార్యకర్తలు కేటీఆర్‌కు అపూర్వ స్వాగతం పలికారు.దిక్కులు పిక్కటిల్లే నినాదాలు.. భారీ గజమాల స్వాగత కార్యక్రమం కోసం ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల నుండి గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆర్మూర్ బైపాస్ రోడ్డు వద్దకు చేరుకున్నాయి. కేటీఆర్ వాహనశ్రేణి బైపాస్ రోడ్డు వద్దకు రాగానే కార్యకర్తల ఉత్సాహం అంబరాన్ని తింది. "కేటీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి", "వచ్చేది కేసీఆర్ రాజ్యమే" అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులు కేటీఆర్‌కు భారీ గజమాల వేసి ఘనంగా సత్కరించారు.

నయా జోష్ నింపిన బైక్ ర్యాలీ

అనంతరం అక్కడి నుంచి పార్టీ శ్రేణుల కోలాహలం మధ్య భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కేటీఆర్ వాహనశ్రేణి అగ్రభాగాన సాగగా, వందలాది బైక్‌లతో కార్యకర్తలు ఆయనను అనుసరించారు. ఈ ర్యాలీ పట్టణ పురవీధుల గుండా సాగి మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నివాసానికి చేరుకుంది. కేటీఆర్ రాకను పురస్కరించుకుని ఆర్మూర్ పట్టణమంతటా గులాబీ రంగు జెండాలు, భారీ ఫ్లెక్సీలు, తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. కేటీఆర్ పర్యటన ఆర్మూర్ గులాబీ ఆర్మీలో సరికొత్త ఉత్సాహాన్ని, నయా జోష్‌ను నింపింది. జీవన్ రెడ్డి నివాసంలో మధ్యాహ్న భోజనం ముగించుకున్న అనంతరం కేటీఆర్ అక్కడి నుండి నేరుగా ఆదిలాబాద్ రైతు గర్జన సభకు బయలుదేరి వెళ్లారు.

కార్యకర్తలకు జీవన్ రెడ్డి అభినందనలు

తన పిలుపునందుకుని స్వచ్ఛందంగా తరలివచ్చి కేటీఆర్ స్వాగత కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసినందుకు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణుల క్రమశిక్షణ, నిబద్ధతను ఆయన కొనియాడారు. కార్యక్రమ సక్సెస్‌కు సహకరించిన పార్టీ నాయకులకు, నియోజకవర్గ కార్యకర్తలకు ఆయన ప్రత్యేక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు.

వైభవంగా మాదిగ మహారాజుల శోభాయాత్ర

- నగర వీధుల్లో హోరెత్తిన డప్పు దరువులు.. వేలాదిగా తరలివచ్చిన జనసందోహం

- రాజ్యాంగ స్ఫూర్తితోనే మాదిగలకు రాజకీయ అధికారం: డా. విశారదన్ మహారాజ్



నిజామాబాద్,
(ప్రజా కలం ప్రతినిధి) నవంబర్ 01:

నిజామాబాద్ నగరంలో మాదిగ మహారాజుల శోభాయాత్ర ఆత్మ గౌరవ ప్రతీకగా, అత్యంత వైభవంగా సాగింది. మాదిగ జాగృతి సంఘం (ఎంటీఎస్) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఈ భారీ ప్రదర్శనకు జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన జనసందోహంతో నగర వీధులు కిక్కిరిసిపోయాయి. డప్పు దరువులు, కోలాటాలు, డీజేల మోతలు, సాంస్కృతిక ప్రదర్శనల నడుమ యాత్ర అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. నగరంలోని బోర్గం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర పులాంగ్, ఎల్లమ్మగుట్ట మీదుగా ఎన్టీఆర్ చౌరస్తాకు చేరుకుంది. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభ, రోడ్‌షోలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సామాజిక విశ్లేషకులు డా. విశారదన్ మహారాజ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు అత్యధిక జనాభా కలిగిన సామాజిక వర్గమని ఆయన గుర్తు చేశారు. వేల సంవత్సరాల క్రితమే జంబూద్వీప రాజ్యాన్ని ఏలిన మహోజ్వల చారిత్రక నేపథ్యం కలిగిన మాదిగ జాతి.. కాలక్రమేణా అంటరానితనం, సామాజిక వివక్షకు గురై గ్రామాల చివరకు నెట్టబడటం విచారకరమన్నారు.

కల్మషం లేని ప్రజాస్వామ్యం, డా.బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తితోనే మాదిగ జాతి తిరిగి ఆత్మగౌరవాన్ని పొంది, మహారాజులుగా జీవించే మార్గం సుగమమవుతుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో తెలంగాణ గడ్డను మాదిగలే పరిపాలించాలనే ఆకాంక్షను ఆయన ఈ సందర్భంగా వ్యక్తపరిచారు.

మాదిగలు స్వశక్తితో తమ జాతిని రక్షించుకుంటూనే, సమాజంలోని ఇతర వెనుకబడిన, పీడిత వర్గాల హక్కుల కోసం కూడా అండగా నిలబడి పోరాడా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రముఖ నాయకులు సుమన్, ప్రేమ్, మహిపాల్, నాగేశ్వర్, సంతోష్, రాజు, సాయినాథ్, భగేంద్ర సుదర్శన్, మహేందర్‌లతో పాటు పెద్ద సంఖ్యలో మాదిగ విద్యావంతులు, ఉద్యోగులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



ఢిల్లీ గడ్డపై ఎంపీ రఘురాంరెడ్డి నిరసన గర్జన!

- సీఈసీ రాజీనామా డిమాండ్‌తో ఇండియా కూటమి భారీ ర్యాలీ

- తోటి ఎంపీలతో కలిసి రామ్‌లీలా మైదానానికి ప్రదర్శనగా తరలివెళ్లిన ఖమ్మం ఎంపీ.



ఖమ్మం నవంబర్ 01(ప్రజా కలం న్యూస్)

ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా.. ఎన్నికల సంఘం తీరుపై నిరసన గళం వినిపించేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ఢిల్లీ వీధుల్లో సాగిన ఇండియా కూటమి పోరాటంలో భాగస్వాములయ్యారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిరసిస్తూ.. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం నిర్వహించిన భారీ ర్యాలీలో తోటి ఎంపీలతో కలిసి పాల్గొన్నారు.

ఢిల్లీలోని బీకేఎస్ మార్గ్‌లో ఉన్న ఎంపీ క్వార్టర్స్ నుంచి బయలుదేరిన రఘురాంరెడ్డి.. ఇతర ఎంపీలతో కలిసి మింటో రోడ్--కనాట్ ప్లేస్ కూడలి మీదుగా రామ్‌లీలా మైదానానికి భారీ ప్రదర్శనగా తరలివెళ్లారు. ఇండియా కూటమికి చెందిన వివిధ పార్టీల నేతలు, ఎంపీలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ, సీఈసీ రాజీనామా చేయాలంటూ నినాదాలు చేశారు.

ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడాలని, ఓటర్ల జాబితాల సవరణలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలని ఇండియా కూటమి నేతలు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని స్పష్టం చేశారు. అనంతరం రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకున్నారు.

ఢిల్లీలో ఇండియా కూటమి పోరుబాట..

- రాంలీలా మైదానానికి బయలుదేరిన రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి.

పాలేరు నవంబర్ 01(ప్రజా కలం న్యూస్)

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియను నిరసిస్తూ.. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి చేపట్టిన మెగా ర్యాలీకి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ముందస్తుగానే ఢిల్లీ చేరుకున్నారు.

న్యూఢిల్లీలోని బీకేఎస్ మార్గ్‌లో ఉన్న ఎంపీ క్వార్టర్స్ నుంచి మింటో రోడ్--కనాట్ ప్లేస్ కూడలికి ఆదివారం ఉదయం బయలుదేరిన వారు.. అక్కడి నుంచి ఇండియా కూటమి నేతలు, కార్యకర్తలతో కలిసి భారీ ప్రదర్శనగా రామ్‌లీలా మైదానానికి చేరుకోనున్నారు. అనంతరం నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు. ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా.. ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత కోసం ఢిల్లీ వేదికగా గళమెత్తనున్న ఇండియా కూటమి పోరాటంలో భాగస్వాములైన మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి వెంట భారీగా పార్టీ శ్రేణులు కదలిరానున్నాయి.



మామడ మండలంలో ఇంటి వద్దనే సుఖ ప్రసవం

- 108 సిబ్బంది సేవకు అభినందనలు

నిర్మల్ నవంబర్ 01 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

మామడ మండలంలోని వాస్తాపూర్ గ్రామంలో 108 సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి తల్లీబిడ్డను కాపాడారు.

వాస్తాపూర్ కు చెందిన పి.రజిత (23)లి కు తొలి కాన్పు నొప్పులు అధికం కావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇచ్చారు. మామడకు చెందిన అంబులెన్స్ సిబ్బంది ఇ ఎం టి సురేష్, పైలట్ హఫీజ్ వెంటనే గ్రామానికి చేరుకున్నారు.

నొప్పులు తీవ్రంగా ఉండటంతో ఆసుపత్రికి తరలించే సమయం లేక, ఇ ఎం టి సురేష్ ఇంటి వద్దనే ప్రసవం చేశారు. రజిత పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లీబిడ్డ ఇద్దరినీ సురక్షితంగా నిర్మల్ ఎం సి హెచ్ ఆసుపత్రికి తరలించి అడ్మిట్ చేశారు. ప్రస్తుతం తల్లీబిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.

నిర్మల్ లో ప్రశాంతంగా ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్ష...

నిర్మల్ నవంబర్ 01 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల విభాగ సంచాలకులు ఆధ్వర్యంలో ఆదివారం నిర్మల్ జిల్లాలో ఐదు పరీక్ష కేంద్రాలలో నిర్వహించిన ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్షిప్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని నిర్మల్ జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న తెలిపారు . హాజరు శాతం 97.41% గా ఉన్నట్లు వెల్లడించారు. ఈ పరీక్షకు జిల్లా నుండి 889 మంది దరఖాస్తు చేసుకోగా 866 మంది పరీక్షకు హాజరయ్యారు 23 మంది గైరాజరయ్యారు. బైంసా ఉన్నత పాఠశాలలో 146 మందికి 138 , జిల్లా ప్రజా పరిషత్ బాలికల బైంసాలో 143 కి143 మంది, జుమ్మెరథ పెట్ పాఠశాలలో 173 గాను 170 మంది, సోమవార్ పేట్ బాలికల ఉన్నత పాఠశాలలో 173 కు గాను 171 మంది, ఖానాపూర్ జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 254 మందికి గాను 244 మంది హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ పరీక్ష నిర్వహణ కొరకు ప్రతి సెంటర్లో 20 మంది విద్యార్థులకు ఒకరు చొప్పున పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ కు చెందిన సెక్రటరీలను ఇన్విజిలేటర్లుగా నియమించినట్లు, వీరితో పాటు ప్రతి కేంద్రంలో చీఫ్ సూపర్డెంట్ ,డిపార్ట్మెంట్ అధికారి ,సిట్టింగ్స్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ ,సెంటర్ లెవెల్ అబ్జర్వర్ లను నియమించినట్లు వెల్లడించారు . ప్రతి పరీక్ష కేంద్రంలో పోలీస్ సిబ్బందితోపాటు మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులతో పాటు ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఈ పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష తీరును పరిశీలించినట్లు పేర్కొన్నారు

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,Telangana -503001
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com